www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 257 గురువారం, మే 29, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందా : మోడీ నివాళి



న్యూఢిల్లీ, మే 28: ఎన్టీఆర్ జయంతి సందర్భ ంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు.. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషిం చిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటు న్నా రని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధి కారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు.

### విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న
# బిఆర్ఎస్

- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు



/హైదరాబాద్,మే28: గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తా యని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు.

వివరాలు 2లో

## జూన్ 2న రాజీవ్ యువ వికాస కార్యక్రమం

- లబ్దిదారులకు మంజూరు లేఖలు అందించాలి
- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి ఆదేశం



/హైదరాబాద్,మే28: రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని

వివరాలు 2లో



## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

- సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

/హైదరాబాద్,మే28: తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965,

వివరాలు 2లో

### ముప్పై ఏళ్ల పోరాటానికి
# దక్కిన గుర్తింపు

- పద్మశ్రీ ఉద్యమకారులకు దక్కిన గౌరవం
- మందకృష్ణ మాదిగా వెల్లడి



/హైదరాబాద్,మే28:వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులం దరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింద న్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కా రాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు.

వివరాలు 2లో



### పంట నష్టపోయిన
# రైతులకు ఊరట

- పరిహారాన్ని ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం

/హైదరాబాద్,మే28: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరట నిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధు లను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగంట్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

### మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై
# మండిపడ్డ కెటిఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కెసిఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఆరోపణలు



/హైదరాబాద్,మే28:మేడిగడ్డ బ్యారేజీ పై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శిం చారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోప ణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోష మన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడి గడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నిం చడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వానికి పూర్తిగా చెంపపెట్టు

వివరాలు 2లో



### టిడిపి జాతీయ అధ్యక్షుడిగా
# చంద్రబాబు

- మహానాడులో ఏకగ్రీవంగా ఎన్నిక
- ఇప్పటికే 30 ఏళ్లుగా అదే పదవిలో చంద్రబాబు
- మరో రెండేళ్ల పాటు ఆయనే అధ్యక్షుడు

కడప,మే28: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నారా చంద్రబాబు నాయుడు మరో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఇప్పటికే ఆయన ఆ పదవిలో 30 ఏళ్లు పూర్తి చేసుకు న్నారు. 1995 లో తొలిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన అప్పటి నుంచి కొనసాగుతునే ఉన్నారు. టీడీపీ అధ్యక్ష ఎన్నిక ప్రతి రెండేళ్లకొకసారి జరుగుతుంది.

వివరాలు 2లో

# వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

- బిజెపి నేతలకు కిషన్ రెడ్డి క్లాస్



/హైదరాబాద్,మే28:తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు- ప్రెస్ వి

వివరాలు 2లో

## 12 లక్షలు లంచం డిమాండ్

### - ఆర్ఐ కృష్ణను అరెస్ట్ చేసిన ఎసిబి

రంగారెడ్డి,మే 28: లంచం తీసుకుంటున్న అధికారులు ఎంత మందిని అరెస్ట్ చేసినా.. అవినీతి చేసే వాళ్లలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. చిన్న పని పెద్ద పని అనే తేడా లేకుండా లంచం డిమాండ్ చేసే అధికారులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. తాజాగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో లంచగొండి అధికారి చిక్కాడు. పట్టాదార్ పాస్ పుస్తకంలో 7 గుంటల స్థలం నమోదుకు లంచం డిమాండ్ చేసిన ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణని అధికారులు అరెస్ట్ చేశారు. రూ.12లక్షలు ఇస్తే భూమిని పాస్‌బుక్‌లో నమో దు చేస్తానని బాధితుడిని కృష్ణ బెదిరించాడు. ఆర్ఐతో మాట్లాడిన కాల్ రికార్డులను బాధితులు ఎసిబి అధికారులకు ఇచ్చారు. దీంతో ఆర్ఐ కృష్ణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు.

## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

(మొదటి పేజీ తరువాయి)

జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితుల య్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

## ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారుల౦దరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదం దలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొద లైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటుంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఆయన ఉన్నారు. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.కాగా నేడు మహానాడులో పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకొనేందుకు నోటిఫికేషన్ విడుదల అయింది. మొదట అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగిన తర్వాత మిగిలిన కార్యవర్గం ఏర్పాటు అవుతుంది. అయితే టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అధ్యక్షపదవి ఏకగ్రీవం అవుతూనే ఉంది.ఇక పార్టీ అధ్యక్షపదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు.. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు..

## 4కోట్ల విలువైన గంజాయి పట్టివేత

భద్రాద్రి కొత్తగూడెం,మే28: తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. వీటి రవాణా మాత్రం ఆగడంలేదు. ఈజీ మనీకి అలవాటు పడ్డ వారు గంజాయిని రవాణా చేస్తున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది.



పక్కా సమాచారంతో బుధవారం జూలూరుపాడు మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి 8.30 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. అనంతరం తొమ్మిది మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి ధర మార్కెట్ లో

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్సలర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# జూన్ 2న రాజీవ్ యువ వికాస కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తోడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి తో పాటు- రాష్ట్ర జి.డి.పి. లో వారిని భాగస్వామ్యం చేసే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలని సి.ఎస్ సూచించారు. అదేవిధంగా వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత జిల్లాలలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలని సి.ఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ-వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగ డుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలు ఒడటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలా కోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు- కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

# కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

### ● కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు



గజ్వేల్,మే28: కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం.విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే

# వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు- పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు- అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు.బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు- ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

### ● దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,మే28: మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటు-ంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. ఈ క్రమంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు- రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు- గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

# బాసర ఆర్జీయూకెటిలో నోటిఫికేషన్ విడుదల


బాసర,మే 28: ఆర్జీయూకేటీ- బాసర, మహబూబ్ నగర్ సెంటర్ లలో ఆరు సంవత్సరాల సమీకృత విద్యా విధానంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించుటకు అడ్మిషన్ నోటిఫికేషన్ ను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విడుదల చేశారు. గ్రామీణ పేద విద్యార్థులకు 2008వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటయిందని, తదనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నామని తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేద

# తాడ్వాయి రోడ్డుపై ఇసుక లారీ బోల్తా



**ములుగు ప్రతినిధి మే 28 (పీపుల్స్ న్యూస్):**ఇసుక లారీ అదుపుతప్పి బోల్తాపడిన ఘటన తాడ్వాయి పసర మధ్యలో బుధవారం తెల్లవారు జామున జరిగింది దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి విషయం తెలుసు కున్న ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పిఎస్ఐ సతీష్ కానిస్టేబుల్ సాంబ టీజీఎస్పి సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేశారు రెండు జెసిబితో దాదాపు నాలుగు గంటల సేమించి లారిని తొలగించారు

# తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం 2025- 26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం




GOVERNMENTOFTELANGANA
TELANGANATRIBALWELFARERESIDENTIAL DEGREECOLLEGE(Girls)
@ ETURUNAGARAM,MULUGU
Email:ttwrdcgirls.mulugu@gmail.com
Website:http://ttwrdcs.in/Mulugu

తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం 2025- 26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు మీ మా మన టిజిటిడబ్ల్యుఆర్ డి సి ఏటూర్ నాగారం ములుగు కాలేజీలో అడ్మిషన్లు పొందగలరు. డిగ్రీ కాలేజ్ లో అడ్మిషన్లను పొందాలంటే ముందుగా దోస్తులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల మా టీజీటీ డబ్ల్యూ ఆర్ డిసి తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో సులభంగా అడ్మిషన్లు పొందవచ్చును. దోస్త్ లో ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ఈనెల 24న ముగిసింది. దోస్తులో సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ఈనెల 30 నుండి జూన్ 6 వ తారీకు వరకు అవకాశం ఉంది.

ఇప్పటి వరకు దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకొని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మా కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ డి. శ్రీ వాణి గారు ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా సమాచారం కోసం మా కళాశాల సిబ్బంది యొక్క ఈ కింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

ప్రిన్సిపాల్ : 8332864686
వైస్ ప్రిన్సిపాల్ : 9515960845
ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ : 9866242712

28/5/25
Principal
TGTWRDC (G) MULUGU - 643
at PMRC ITDA ETURNAGARAM
Dist : MULUGU - 506165



**ములుగు ప్రతినిధి మే 28 (పీపుల్స్ న్యూస్):** ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు మీ మా మన టిజిటిడబ్ల్యుఆర్ డి సి ఏటూర్ నాగారం ములుగు కాలేజీలో అడ్మిషన్లు పొందగలరు. డిగ్రీ కాలేజ్ లో అడ్మిషన్లను పొందాలంటే ముందుగా దోస్తులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల మా టీజీటీ డబ్ల్యూ ఆర్ డిసి తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో సులభంగా అడ్మిషన్లు పొందవచ్చును. దోస్త్ లో ఫస్ట్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ఈనెల 24న ముగిసింది. దోస్తులో సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ఈనెల 30 నుండి జూన్ 6 వ తారీకు వరకు అవకాశం ఉంది.ఇప్పటి వరకు దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకొని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మా కళాశాల ప్రధానచార్యులు డాక్టర్ డి. శ్రీ వాణి ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా సమాచారం కోసం మా కళాశాల సిబ్బంది యొక్క ఈ కింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.ప్రిన్సిపాల్ : 8332864686 వైస్ ప్రిన్సిపాల్ : 9515960845 ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ : 9866242712

# రైతుల వడ్ల కొనుగోలులో రాజకీయాలు

**బిఆర్ఎస్. అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్**




**ములుగు (వెంకటాపూర్) ప్రతినిధి మే 28 (పీపుల్స్ న్యూస్):**వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉన్న ఐకెపి సెంటర్లలో రైతుల యొక్క వడ్ల కొనుగోలులో రాజకీయాలు చేస్తున్నారని బి ఆర్ ఎస్ మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులలో కూడా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ అనే విధంగా తేడా చూపుతున్నారని, పార్టీ పరంగా వడ్ల కొనుగోలు,లారీల కేటాయింపు చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని,మహిళా సంఘాల కి కేటాయించే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో సంఘాల భర్తల పెత్తనం కొనసాగుతుందని తెలిపారు.ఒకవైపు వర్షంతో రైతులు నష్టపోతున్న కూడ రైస్ మిల్లర్లతో కుమ్మక్కై దాదాపుగా 6నుండి8 కేజీ లు కటింగ్ చేస్తున్నారని తెలిపారు.రైతులకి మేలు చేస్తా అన్న ప్రభుత్వానికి ఇలాంటి విషయాలు తెలియడం లేదా అని ప్రశ్నించారు.రానున్న రోజుల్లో భారాస ప్రభుత్వం వస్తుందని తప్పకుండా ఇంతకు ఇంత ప్రతి స్పందన ఉంటుందని రాజ్ కుమార్ తెలిపారు.

# టి డబ్ల్యూ జె ఎ రెండవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క




**ములుగు ప్రతినిధి మే 28 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ హనుమకొండ లో జరుగు రెండవ రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, గౌరవాధ్యక్షులు భూక్య సునీల్ ఐ జె యూ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ మహమ్మద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు సీతా రాంరెడ్డి ఆర్థిక సహాయం..



**రేగొండ,మే 28(పీపుల్స్ న్యూస్ ):** రేగొండ మండల కేంద్రంలోని గడిపల్లి కి చెందిన నిరుపేద మహిళ కట్కూరి సరితకు డా.. ఏడునూతుల సీతా రాం రెడ్డి బుధవారం ఆర్థిక సహాయం చేశారు. గత రెండేళ్ల క్రితం సరిత భర్త మృతి చెందగా ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె ఆర్థిక పరిస్థితి పాత్రికేయులు సామల తిరుపతిరెడ్డి రంగయ్యపల్లి వాస్తవ్యులు హైదారాబాద్ కి చెందిన డా సీతారాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా 10వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. డాక్టర్ సీతారాం రెడ్డి ఇటీవల మండల కేంద్రంలోని ఏడునూతుల వంశస్థులు ఇష్టదైవంగా కొలిచే శ్రీ వేణుగోపాలస్వామి ఆలయా అభివృద్ధికి అన్ని రంగాల్లో తీర్చిదిద్దేలా కృషి చేస్తున్న నేపథ్యంలో, ప్రముఖ పాత్రికేయుడు తిరుపతి రెడ్డి డాక్టర్ సీతారాం రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆమె బాధను వివరించగా మానవత్వ దృక్పథంతో స్పందించి నగదును అందజేయాల్సిందిగా తిరుపతి రెడ్డికి అందజేశారు. దానితో సరిత ఇంటికీ వెళ్లి తిరుపతి రెడ్డి బృందం నగదును అందచేశారు. ఇట్టి నగదును డాక్టర్ సీతారాం రెడ్డి అందజేసిన నగదు తీసుకున్న సరిత కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి రెడ్డి అందజేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, గ్రామస్తులు దొడ్ల రాజిరెడ్డిలు ఉన్నారు.

# ఎస్ సి విద్యార్థుల పట్ల వివేక్షత చూపుతున్న ఎస్ సి గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని సస్పెండ్ చేయండి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా సెక్రెటరీ మారేపల్లి మల్లేష్**

**చిట్యాల మే 28(పీపుల్స్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకులాల సంబంధించి 12 జూనియర్ కళాశాలలో మూసివేయడానికి కుట్టలు చేస్తున్న ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తూ ఎస్సి విద్యార్థుల పట్ల వివక్షత చూపుతున్న సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఎస్సీ విద్యార్థుల కోసం పెద్ద పీటం వేస్తున్న తరుణంలో సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని జోగులాంబ గద్వాల కరీంనగర్ చొప్పదండి ఖమ్మం మహబూబాద్ సిద్దిపేట సంగారెడ్డి కామారెడ్డి జయశంకర్ భూపాలపల్లి జనగాం మేడ్చల్ మల్కాజిగిరి ఈ 12 జిల్లాల ఎస్సీ గురుకులాల కళాశాలలను సరి పడా విద్యార్థులు లేరని సాకులతో మూసివేయడం సరికాదన్నారు విషయం సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ గురుకుల మంత్రి పొన్నం ప్రభాకర్ కు టెట్ ద్వారా చేర్చపరచం 2025 విద్య సంవత్సరంలో నుండి అక్కడ చదువుతున్న విద్యార్థులు ఎక్కడికి పోవాలి తెలియక ఆందోళన చెందుతున్నారని వాపోయారు ఆమె నిర్ణయం పట్ల దళిత విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు ఒకే కాలేజీలో రెండు కోర్సుల చొప్పున ఇంటర్ ప్రాథమిక సంవత్సరంలో 120 ద్వితీయ సంవత్సరంలో 120 మంది మొత్తం 240 సీట్లు ఉంటాయన్నారు 12 గురుకులాల్లో జూనియర్ కళాశాలలు మూసివేయడం వల్ల సీట్లు రద్దు అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు దీనివల్ల నిరుపేద దళిత విద్యార్థులు గురుకుల విద్యను కోల్పోతారన్నారు ఈ విషయాన్ని గమనించి సీఎం స్పందించి ఎస్సి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం



# కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గా నాగేశ్వర్ రావు ను నియమించండి

**మంత్రి సీతక్క కి సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగయ్య పటేల్ విజ్ఞప్తి**
**ములుగు జిల్లా లో ప్రజా సమస్యలు చాలా పేర్కొని ఉన్నాయి**



**ములుగు ప్రతినిధి మే 28 (పీపుల్స్ న్యూస్):**కొంతమంది స్వార్థ పరులు సీతక్క పేరుచెప్పుకొని అనేక అరాచకాలకు పాల్పడు చున్నారు దుడ్డున్నోడిదే గేదే (గడిల పెత్తనం కొనసాగుతుంది )అనే సామెత గా మారింది అధికారులు కూడా వారిచేతుల్లోనే ఉండి గడిలనుండి హుకుం జారీ అవుతుంది వారు చెప్పిందే ఆజ్ఞ గా నడుస్తుంది ఇది సామాన్య పేద ప్రజలకు శాపం గా మారింది సకల జనుల కు ఆమోద యోగ్యుడైన వ్యక్తిని జిల్లా అధ్యక్షులు గా నియమించండం వలన జిల్లా ప్రజలుస్వేచ్ఛగా జీవించ గలుగు తారు .హంతలకు మాన భంగాలు చేస్తూ రౌడి ఇజం ప్రదర్శించే వారికి అవకాశం లేకుండా పోతోందని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా లింగయ్య పటేల్ మంత్రి సీతక్క ని కోరారు ఈ కార్యక్రమం లో లంబాడి న్యాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీ(బబ్లు) నాయక్ తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు పెద్ద అశోక మాదిగ చిన్న అశోక్ మాదిగ యాక య్య మాదిగ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నా

# వర్షానికి తెగిన మట్టి రోడ్డు.. ఇప్పుడే ఇలా..వర్షాకాలంలో

**ములుగు ప్రతినిధి మే 28 (పీపుల్స్ న్యూస్):**ఏటూరునాగారం: ములుగు జిల్లా ఏటూరునాగారం ఏజెన్సీలో మంగళవారం రోజున రాత్రి కురిసిన భారీ వర్షానికి ఏటూరునాగారం మండలం దోడ్ల-మల్యాల గ్రామాల మధ్య గల జంపన్న వాగుపై నిర్మించిన తాత్కలిక మట్టి రోడ్డు వరద ప్రవాహానికి తెగిపోయింది. దీంతో మల్యాల, కొండాయి, ఐలాపూర్ గ్రామాలకు రవాణా సౌకర్యాలు నిలిచి పోయాయి అయితే విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఏటూరునాగారం ఏంపీవో కూమార్ తాత్కలిక రవాణా కోసం మల్యాల జంపన్న వాగు వద్ద ఏయిర్‌బోట్(గాలి పడవ) ఏర్పాటు చేశారు.ఇదిలా ఉండగా.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందు ముందు జంపన్నవాగు పై అత్యవసర ప్రయాణం చేయడం కష్టమవుతుందని, అత్యవసరంగా వైద్య సేవలు సైతం అందే పరిస్థితి ఉండదు అన్న విషయాన్ని కాంగ్రెస్ మండల నాయకులు మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం పై స్పందించిన మంత్రి సీతక్క మళ్లీ భారీ వర్షాలు కురిసి జంపన్న వాగులో వరద ప్రవాహం నెలకొన్న మల్యాల,కొండాయి,ఐలాపూర్ గ్రామాలకు ప్రయాణం కోనసాగే విధంగా కొండాయి నుండి ఊరట్టం వరకు గల రహదారి పై చిప్స్,డస్ట్ పోసి రవాణా కోనసాగేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి సీతక్క తెలపారని కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తెలిపారు.ఇప్పుడే ఇలా..వర్షకాలంలో ఎలా..జంపన్న వాగు పై నిర్మించిన బ్రిడ్జి గత రెండు సంవత్సరాల క్రితం వచ్చిన వరదలకు కొట్టుకుపోయింది. అప్పటి నుండి వర్షాకాలంలో కొండాయి,మల్యాల,ఐలాపూర్ గ్రామాల ప్రజలు రవాణా సౌకర్యం కోసం అవస్థలు పడుతూన్నారు



# రుణ గ్రహీతలకు ఆదర్శంగా నిలుస్తున్న స్వయం సహాయక సంఘాలు

**-ప్రోత్సాహంగా వాటర్ కూలర్ కమ్ డిస్పెన్సర్ ను బహుకరించిన బ్యాంక్ మేనేజర్ బి నవీన్**
**-అభినందనలు తెలిపిన ఏపిఎం రవివర్మ**



**మొగుళ్ళ పల్లి మే28 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎస్బీఐ బ్యాంకు పరిధిలోని స్వయం సహాయక సంఘాలు బ్యాంకు నుండి తీసుకున్న 100 శాతం రుణాలను తిరిగి చెల్లిస్తూ..రుణ గ్రహీతలకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారికి ప్రోత్సాహంగా వాటర్ కూలర్ కమ్ డిస్పెన్సర్ ను బ్యాంక్ మేనేజర్ బి నవీన్ బహుమతిగా అందించారు. బుధవారం మండల కేంద్రంలోని వెలుగు సమాఖ్య కార్యాలయంలో వీవోఏల సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంక్ మేనేజర్ బి నవీన్ స్వయం సహాయక సంఘాల సభ్యులనుద్దేశించి మాట్లాడారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను నిర్దేశించిన సమయంలో చెల్లించడం ద్వారా..బ్యాంకు అభివృద్ధితో పాటు..సభ్యులు మళ్లీ రుణ సదుపాయం పొంది అభివృద్ధి చెందేందుకు వీలుంటుందని తెలిపారు. కొంతమంది బ్యాంకులో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించకపోవడం మూలంగా బ్యాంకు లావాదేవీలు దెబ్బతింటాయని, దీంతో ప్రజలకు, రైతులకు, మహిళా సంఘాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి రుణాలు తీసుకున్న వారు బ్యాంకుకు నిర్దేశించిన సమయంలో తిరిగి ఆ రుణాలను చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి దోహదపడాలన్నారు. కాగా 100 శాతం తీసుకున్న రుణాలను చెల్లించి..మండల వెలుగు సమాఖ్యకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్న స్వయం సహాయక సంఘాలకు ఏపీఎం రవివర్మ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, సీసీలు బి శ్రీనివాస్, బి ప్రవీణ్, వీవోఏలు ఎస్ తిరుపతి, వి బాలకృష్ణ, ఎల్ బాపురావు, ఎస్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు









**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క.**
**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ.**
**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ.**
**రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం.**

**ములుగు ప్రతినిధి మే 28 (పీపుల్స్ న్యూస్):**రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యల ను అధికారులు వివరించారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు.యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు.మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీ లు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, బి సి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గురువారం, మే 29, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
4

## వివాహ వేడుకల్లో నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్.




**రేగొండ,మే28(పీపుల్స్ న్యూస్):**భూపాలపల్లి నియోజకవర్గంలో ని రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పలువురు కాంగ్రెస్ నాయకులతో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన పార్టీ అభిమాని గంజి సరోజన– సుందరయ్య దంపతుల కుమార్తె శైలు వెడ్స్ తేజ బాబు ల వివాహము స్వగృహంలో జరగగా, వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే గండ్ర పాల్గొని నూతన వధూవరులను అక్షంతలతో దీవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఒకటి అవుతున్న నూతన వధూవరులు కష్టసుఖాల్లో పాలు పంచుకొని పిల్లాపాపలతో సుఖ జీవనం గడపాలని ఆశీర్వదిస్తూ నూతన వస్త్రాలను అందజేశారు. ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర వెంట జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాయినేని సంపత్ రావు, మాజీ సర్పంచ్ మేడిపల్లి శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు చుక్క జనార్దన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నడిపెల్లి చక్రధర్ రావు,గంజి రజనీకాంత్, తదితర నాయకులు ఉన్నారు.

## పుచ్చకాయ తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్ పెరుగుతుందా?



పుచ్చపండు.. దీనిని ప్రతి ఒక్కరు ఇష్టపడతారు. ఇందులో నీటి శాతం అధికంగా ఉంటుంది. సమ్మర్ సీజన్‌లో ప్రతి ఒక్కరికి ఎంతో మంచిది. అయితే డయాబెటిస్ ఉన్నవారు ఈ పండును తినవచ్చా? ఒక వేళ తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయా? దీని గురించి నిపుణులు ఏమంటున్నారు..? మధుమేహ వ్యాధిగ్రస్తులు తీపి పదార్థాలు తినకూడదని అందరికీ తెలుసు. ఎందుకంటే అవి చక్కెర స్థాయిలను పెంచుతాయి. అటువంటి పరిస్థితిలో మధుమేహంలో అనేక పండ్లు తినొద్దని వైద్యులు చెబుతుంటారు. ఎందుకంటే వాటిలో చక్కెర స్థాయిలను పెంచే సహజ చక్కెర ఫ్రక్టోజ్ ఉంటుంది. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో ప్రసిద్ధి చెందిన పుచ్చకాయను మధుమేహ వ్యాధిగ్రస్తులు తినాలా వద్దా అనే దానిపై చాలా గందరగోళం చాలా మందిలో ఉంటుంది.ఇక్కడ మీరు డయాబెటిస్‌లో పుచ్చకాయ వల్ల కలిగే ప్రయోజనాలు, హాని గురించి తెలుసుకోవచ్చు. అలాగే దానిని సరిగ్గా ఎలా తినాలో కూడా తెలుసుకోండి. సమతుల్య ఆహారంలో భాగంగా పుచ్చకాయ తీసుకుంటే చక్కెర స్థాయిలపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదంటున్నారు నిపుణులు. డయాబెటిస్ ఉన్న రోగులలో గుండె జబ్బులు చాలా సాధారణం. నియంత్రిత పరిమాణంలో పుచ్చకాయ తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పుచ్చకాయకు ఎరుపు రంగును ఇచ్చే లైకోపీన్ అనే భాగం శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, లైకోపీన్ హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పనిచేస్తుంది.

## గుడ్డు పెంకులతో ఒంటి నొప్పులు చిటికెలో మాయం చేయొచ్చు.. ఎలాగో తెలుసా?



మనలో చాలా మంది గుడ్లను ఉడకబెట్టి, గుడ్డు పెంకులను పారేస్తుంటాం. కొంత మంది మొక్కలకు ఎరువుగా గుడ్డు పెంకులను ఉపయోగిస్తారు.కానీ ఎరువులు తయారు చేయడమే కాకుండా గుడ్డు పెంకులను అనేక ఇతర ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించవచ్చు. కాబట్టి గుడ్డు పెంకులను ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం..సాధారణంగా గుడ్లను ఉడకబెట్టి, గుడ్డు పెంకులను పారేస్తుంటాం. కొంత మంది మొక్కలకు ఎరువుగా గుడ్డు పెంకులను ఉపయోగిస్తారు. కానీ ఎరువులు తయారు చేయడమే కాకుండా గుడ్డు పెంకులను అనేక ఇతర ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించవచ్చు. కాబట్టి గుడ్డు పెంకులను ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం..వంట గదిలో పాత్రల మరకలను తొలగించడంలో గుడ్డు పెంకులు చాలా సహాయపడతాయి. గుడ్డు పెంకులు ముఖ్యంగా పాన్‌ల నుంచి మాడిన మరకలను తొలగించడానికి ఉపయోగపడతాయి.కీటకాల నుండి రక్షించడానికి గుడ్డు పెంకులను ఉపయోగించవచ్చు. కీటకాలు, బొద్దింకలు, బల్లులు ఒక్క క్షణంలో ఇంట్లో నుండి మాయమైపోవాలంటు గుడ్డు పెంకులను పొడి చేసి ఇంట్లో ఒక మూలలో ఉంచాలి. ఇలా చేస్తే కీటకాలు దూరంగా ఉంటాయి.గుడ్డు పెంకులతో శరీర నొప్పులను కూడా చిటికెలో నయం చేయవచ్చు. అందుకు గడ్డుపెంకుల తోపాటు ఆపిల్ సైడర్ వెనిగర్ కూడా కావాలి. ఎలా అప్లై చేయాలంటే..ఒక గిన్నెలో ఆపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని దానితో గుడ్డు పెంకు పొడి కలుపుకోవాలి. ఇప్పుడు దానిని నొప్పి ఉన్న ప్రాంతానికి అప్లై చేయాలి. ఇలా చేస్తే నొప్పి త్వరగా తగ్గడం మీరు గమనిస్తారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, మే 28, (పీపుల్స్ న్యూస్ ) :** బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని బీఆర్ఎస్ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు.

## మలేరియా డెంగు చికెన్ గునియా మెదడు వాపు వ్యాధుల పట్ల అవగాహన

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు





**ములుగు ప్రతినిధి మే 28 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మీటింగ్ నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగు చికెన్ గునియా మెదడు వాపు మొదలగు కీటక జనిత వ్యాధుల పట్ల సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని, కీటక జనిత వ్యాధుల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖను కోరారు. ములుగు జిలా ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ ప్రొవైడర్స్ ,ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు,ఎంసిఎచ్ వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లా మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రాపిడ్ యాక్షన్ టీమ్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆంటీ లార్వా ,ఆంటీ అడల్స్ లాంటి ముందస్తు చర్యలపై సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకోవాలని,హై రిస్క్ గ్రామాలను గుర్తించాలని తెలుపుతూ, దోమతెరలను పంపిణీ , మలేరియా వ్యాధి నిర్ధారణ ఆర్డిటి పరీక్షల కిట్లను, డెంగు కిట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిల్వలు ఉంచాలని ప్రోగ్రాం ఆఫీసర్లకు సూచించారు. ఆంటీ లార్వా ఆంటీ అడల్స్ వినియోగించే టీమో పాస్, మలాథియాన్ ,పైరిత్రిన్ రసాయనాలను సమకూర్చుకొని ఆంటీ లార్వా ఆంటీ అడల్స్ కార్యాచరణను అమలు చేయాలనితెలిపారు. వరద ముంపు గ్రామాలలో, ప్రసవానికి దగ్గరలో వున్న గర్భిణీ స్త్రీలను తరలించు టకు వీలుగా ముందస్తు ప్రణాళికలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకొవాలని, గర్భిణీ స్త్రీల జాబితాను జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపర్డెంట్ కు మరియు ఎటునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిఇన్ డెంట్ పంపించాలని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, రెగ్యులర్గా ఆరోగ్య కార్యకర్తలతోఆశా కార్యకర్తలతో ప్రతిరోజు" డ్రైడే " కార్యక్రమాన్ని నిర్వహించాలని, మలేరియా డెంగ్యూ, చికెన్ గున్య, మెదడు వాపు వ్యాధులకు ఇచ్చే మందులను ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీసం మూడు నెలలకు సరిపోయే నిల్వలను ముందస్తుగా సమకూర్చుకోవాలని, వాంతులు విరోచనాలు డయేరియా జాండీస్ మొదలగు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మందులను కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనిల్వ ఉంచుకోవలని మెడికల్ ఆఫీసర్లకు తెలిపారు. అలాగే 0-5 సంవత్సరంలో పిల్లల జాబితాను 60 సంవత్సరాల పైబడిన వృద్ధుల జాబితాను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి జాబితాను అదేవిధంగా క్యాన్సర్ మధుమేహము రక్తపోటులతో బాధపడే వారి జాబితాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకొని వారికి నాలుగు నెలలు సరిపోయే మందులను ముందస్తుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిల్వలు ఉండేటట్లు చూడాలని ప్రోగ్రాం ఆఫీసర్స్ కు తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడు వాపు లాంటి వ్యాధులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యాధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. జగదీశ్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఐటీడీయే ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.క్రాంతి కుమార్, కమ్యూనిటీకి హెల్త్ సెంటర్ ఏటూరు నాగారం సూపరిండెంట్ డాక్టర్. సురేష్,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్ చంద్రకాంత్ డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, మానిటరింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, జిల్లా స్టోర్ ఫార్మసీ ఆఫీసర్ వినోదర్ డీఈవో కిరణ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎంసీహెచ్ వైద్యాధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.

## రేగొండలోమంచి నీటి బోరు మోటార్లను స్విచ్చాన్ చేసిప్రారంభించిన..ఎమ్మెల్యే జీఎస్సార్





**రేగొండ,మే28(పీపుల్స్ న్యూస్):**రేగొండ మండల కేంద్రంలో ప్రజలు తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామపంచాయతీ పాలకులు, ఆర్డబ్ల్యూఎస్ ,మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేసి దహార్తిని తీర్చాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు.ముందుగా రేగొండ మండల కేంద్రంలో రూ.4 లక్షల వ్యయంతో కొత్తగా వేసిన రెండు బోరు మోటార్లను స్విచ్చాన్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..ప్రజలకు మంచి నీటి ఇబ్బంది లేకుండా చూడటమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా దామరని చెప్పలేక చెందిన తండ్రి సత్తన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుమొట్టే కిరణ్ పటేల్ కు ఎమ్మెల్యే గండ్ర జన్మదిన శు భాకాంక్షలు తెలిపి, బర్డే కేకు కట్ చేశారు. ఎమ్మెల్యే గండ్ర ఈరోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, దామరంచపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొట్టే కిరణ్ పటేల్ జన్మదినం సందర్భంగా రేగొండ మండల కేంద్రంలో బోర్లను స్విచ్ ఆన్ చేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కిరణ్ పటేల్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బర్త్ డే కేకు కట్ చేసి కిరణ్ పటేల్ కు తినిపించారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో ఎం వెంకటేశ్వర్ రావు, ఆర్డబ్ల్యూసీఐ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి, ఆరో బార్ ముష్క రమేష్,రేగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కృష్ణయ్య, చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి,ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయనేని సంపత్ రావు, ఓబిసి మండల పార్టీ అధ్యక్షులు పొనుగోటి వీరబ్రహ్మం, జిల్లా కాంగ్రెస్ నేతలు దుగ్యాల రాజేశ్వరరావు, ఆలయ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, సూదనబోయిన ఓం ప్రకాష్, పొన్నం రవి,బోట్ల రవి సామ్రాట్ , మేకల బిక్షపతి,గండి తిరుపతి గౌడ్,గంట రమణారెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, ముద్దమల్ల రవి,రఘుపతి, మాజీ సర్పంచ్లు బొజ్జం రవి, ముదుతనపల్లి శంకర్, పటెం శంకర్, కోలపాక సాంబయ్య, ప్రసంగి, సదానందం, అన్నారపు వెంకట్ రెడ్డి, మేకల రవికుమార్, యూత్ అధ్యక్షులు కోయిల క్రాంతి, దుగ్యాల స్వామి, పున్నం ప్రవీణ్, ఎంకే తరుణ్ మేకల శివ,అధికారులు, కార్యకర్తలు ఉన్నారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు అర్హులకు ఇవ్వకుండా అధికారులు నాయకులు మొండి చేయి




**కొత్తగూడెం/ ఖమ్మం/ మే28( పీపుల్స్ న్యూస్ ):**కొత్తగూడెం లోని సింగరేణి కార్పొరేట్ లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాల నియామకం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. పదేళ్ల క్రితం నుండి సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ పద్ధతిన ప్రతి ఏడాది కొందరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను చేర్చుకుంటారు. ఈ ఉద్యోగం కోసం ఒక నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులకు దేహదారుఢ్య పరీక్షలు, పరుగు పందాన్ని నిర్వహించి , అందులో ఎంపికైన వారిని మాత్రమే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాల్లో చేర్చుకుంటారు.కానీ ఈ ఏడాది మాత్రం నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండానే ఒక పోరాటాల పార్టీకి చెందిన నాయకుడు , కొందరు బ్రోకర్లు సూచించిన వారికి మాత్రమే ఈ ఉద్యోగాలను కట్ట పెట్టేందుకు రంగం సిద్ధం చేశారు. దీంతో ప్రతి ఏడాది లాగానే ఈ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థులు, ఇదెక్కడి న్యాయమంటూ ప్రశ్నిస్తున్నారు. సింగరేణి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్నారు. రాజకీయ నాయకుడు పేరు చెప్పి కొందరు బ్రోకర్లు,దళారులు, ఉద్యోగం పెట్టిస్తామని ఒక్కొక్కరి వద్ద నుంచి రెండున్నర నుండి మూడు లక్షలు వసూలు చేస్తున్నట్లు సమాచారం .డబ్బు చెల్లించిన వారికి మాత్రమే ఈ ఉద్యో గం వస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. డబ్బు ఇచ్చిన వారికి సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం ప్రతి ఏడాది తెలంగాణ ఆవిర్భా వ దినోత్సవం ముందు సింగరేణి కార్పొరేట్ లో ప్రైవేటు సెక్యూరి టీ గార్డుల నియామకం జరుగుతుంది. ఈ ఉద్యోగం కోసం ఆరు నెలల ముందు నుండే స్థానిక యువత కోచింగ్ తీసుకుంటూ ఉంటారు. దేహదారుఢ్యం కోసం స్థానిక నిరుద్యోగ యువకు లు మైదానాల్లో కసరత్తులు చేసి ప్రైవేటు సెక్యూరి టీ గార్డ్ ఉద్యోగాల్లో అర్హత సాధించేందు కు అష్ట కష్టాలు పడుతున్నారు.మేము చెప్పిన వారికి ఉద్యోగం ఇవ్వాలని అధికారులు నాయకులు ఒత్తి డి తెస్తున్నారు. డబ్బు ఇచ్చిన వారికి సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం.

## అప్‌డేట్ చేయబడిన సమాచారం ఆధారంగానే చలాన్‌లు జారీ అవుతాయి





**హైదరాబాద్ :క్రైమ్ బ్యూరో, మే 28, (పీపుల్స్ న్యూస్ )** హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఉన్న తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో బుధవారం ఒక ముఖ్యమైన సమావేశం జరిగింది. ట్రాఫిక్ నిబంధనల అమలులో సమాచారం వెంటనే అందుబాటులో ఉండేలా చూడటమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం. టీజీఐసీసీసీ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి , తెలంగాణ రవాణా కమిషనర్ సురేంద్ర మోహన్ ఈ సమావేశాన్ని నిర్వహించారు.రోడ్డు రవాణా అథారిటీ డేటాబేస్‌ను టీజీ ఐసీసీసీ వ్యవస్థతో అనుసంధానించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీనివల్ల చలాన్ వేసే సమయంలోనే వాహనానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు (కాలుష్య నియంత్రణ) సర్టిఫికెట్, బీమా, రిజిస్ట్రేషన్ సమాచారం వంటివి %-% టీజీఐసీసీసీ సిస్టమ్‌లో వెంటనే కనిపిస్తాయన్నారు. ఇలా సమాచారం నేరుగా, వెంటనే అందుబాటులో ఉండటం వల్ల ట్రాఫిక్ పోలీసులు సులభంగా పని చేయగలుగుతారన్నారు. చేతితో వివరాలు తనిఖీ చేసే అవసరం తగ్గుతుందని ఆర్టీఎ డేటాబేస్ నుండి సరైన, అప్‌డేట్ చేయబడిన సమాచారం ఆధారంగానే చలాన్‌లు జారీ అవుతాయన్నారు. . ఈ కొత్త ఆటోమేటిక్ చలాన్ విధానాన్ని అమలు చేయడానికి ఒక ప్రత్యేక బృందాన్ని పంపుతామని రవాణా కమిషనర్ హామీ ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఉన్న ముఖ్యమైన పనుల గురించి కూడా చర్చించారు. వీటిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ సిస్టమ్ (వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించే వ్యవస్థ), పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ (ప్రజలకు సమాచారం ఇచ్చే వ్యవస్థ), మరియు వేరియబుల్ మెసేజ్ డిస్‌ప్లే బోర్డులు (సమాచారం ప్రదర్శించే బోర్డులు) ఉన్నాయి. ప్రస్తుతం టీజీఐసీసీసీ ఉపయోగిస్తున్న కెమెరాల రకాలు, వాటి సాంకేతిక వివరాలు, వీడియో విశ్లేషణ సామర్థ్యాలను కూడా పరిశీలించారు.ఈ సమావేశం చివర్లో, ఆర్టీఎ వ్యవస్థను టీజీఐసీసీసీ మౌలిక సదుపాయాలతో అనుసంధానించడం ఎంతవరకు సాధ్యమో అంచనా వేయడానికి ఒక ప్రత్యేక సాంకేతిక బృందాన్ని నియమించాలని నిర్ణయించారు. ఈ బృందం రెండు వ్యవస్థల మధ్య అనుకూలత, డేటా మార్పిడి పద్ధతులు, మరియు ఇతర సాంకేతిక అవసరాలను పరిశీలించి, సాఫీగా, సమర్థవంతంగా అనుసంధానం జరిగేలా చూస్తుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శివ లింగయ్య, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, అలాగే ఇతర అర్టీఎ అధికారులు , సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.


## బహదూర్ పల్లి లో

# అక్రమ నిర్మాణం.!

### అనుమతి లేని సెల్లార్.. - ఆపై అనుమతులకు మించి నిర్మాణం.! - పట్టించుకోని అధికారులు.!



**కుత్బుల్లాపూర్ : మే 28 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసే అధికారులే లేరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్న ధాఖలాలు మచ్చుక కైనా కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బహదూర్ పల్లి సర్వేనెంబర్ 112 లో ఓ ప్రబుద్ధుడు అనుమతులకు మించి అక్రమ నిర్మాణం చేస్తున్నారు. అధికారుల నుండి %+%o2 నిర్మాణం కోసం అనుమతి తీసుకుని, భారీ సెల్లార్ తో పాటు, %+%o4 నిర్మిస్తున్నారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.



OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT
TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To,
Sri. G.SRINIVAS KUMAR
S/o LATE G.SRIRAMULU
6-1-284/3, PADMARAO NAGAR,
SECUNDERABAD, HYDERABAD

| | |
|---|---|
| Application No / Permit No | 314791/DUND/0486/2023 |
| Date | 03-08-2023 |

Sir/Madam,

Sub: Dundigal Municipality, Medchal - Malkajgiri District - Permission for construction of individual Residential Building in 156.68 Sq.Mtrs (187.39 Sq.Yds) consisting of Stilt for Parking + 2 Upper Floor situated at Plot No: Open Plot, Locality: BAHADURPALLY, Survey No: 112, Bahadurpally(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist). Building Permit Order- Issued - Reg

Ref:
1. Your Application No:314791/DUND/0486/2023 dated: 03-08-2023
2. G.O.Ms.No. 168 MA&UD, Dt.07-04-2012.
3. G.O.Ms.No.7 MA&UD, Dt.05-01-2016.
4. G.O.Ms.No. 62, MA&UD Dt. 21-03-2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri G.SRINIVAS KUMAR |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | Open Plot |
| 2 | Survey No | 112 |
| 3 | LRS APPLIED IN 2019-2020 | M/DUND/007028/2020 |
| 4 | Street | N/A |
| 5 | Village Name | Bahadurpally |
| 6 | Locality | BAHADURPALLY |
| 7 | Mandal Name | Dundigal-Gandimaisamma |

**సెల్లార్ నిర్మాణం కనపడటం లేదా..!**
సదురు నిర్మాణదారుడు ఎలాంటి అనుమతి లేకుండా సెల్లారును ఏర్పాటు చేయడం అధికారుల అవినీతిని బట్టబయలు చేస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సెల్లార్ల వలన అనేక ప్రాంతాలలో ప్రమాదాలు జరిగినప్పటికీ వాటిని దృష్టిలో పెట్టుకుని అధికారులు ఎందుకు అక్రమ సెల్లార్లపై చర్యలు తీసుకోవడంలేదని స్థానిక ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే హుటాహుటిన సరిదిద్దుకొనేందుకు హడావిడి చేసే అధికారులు ముందస్తు చర్యలుగా ప్రమాదాలకు కారణమయ్యే వాటిని గుర్తించే నిర్మాణదారులకు నోటీసులు అందజేస్తే ప్రభుత్వ ఉద్యోగులుగా వారి బాధ్యత అత్యంత పారదర్శకంగా ఉండే అవకాశం ఉందని వారు గుర్తు చేస్తున్నారు. అలాకాకుండా అక్రమ సంపాదనకు అలవాటు పడి అడ్డగోలు సలహాలను నిర్మాణదారులకు ఇస్తూ ప్రత్యక్షంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం సరికాదని అధికారులను ప్రజల హెచ్చరిస్తున్నారు.

**అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండేనా..?**
పారదర్శకంగా అధికారులు పనితీరు ఉంటే అక్రమ నిర్మాణాలు సంఖ్య తగ్గుముఖం పట్టేదని ప్రజలు భావిస్తున్నారు. ఎందుకంటే బహదూర్ పల్లి లో జరుగుతున్న అక్రమ నిర్మాణం వెనుక అధికారులు హస్తాలు ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు మున్సిపాలిటీ అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని చర్చ ప్రజల్లో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం కేవలం వారి ఇష్టానుసారంగానే వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పారదర్శకంగా పనిచేయాల్సిన అధికారులే... కొందరు అక్రమ నిర్మాణాదారులకు మద్దతుగా నిలుస్తూ.. మరికొందరు అక్రమ నిర్మాణదారులకు అడ్డంకులు చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ కారణంతోనే దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారులపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఒకవైపు వేతనాలు తీసుకుంటూ కూడా ఇలా అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించడం వారి వ్యక్తిగత ప్రతిష్టతను దిగజారుస్తుందని ప్రజల పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



# ప్లాట్ నెంబర్ 85లో

# అక్రమ నిర్మాణం.!

## G+2 అనుమతితో G+3 నిర్మాణం.!

## గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ గా నిర్మాణం!




**కుత్బుల్లాపూర్ : మే 28 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్కిల్ 26 పరిధిలోని బాలాజీ లేఔట్ ప్లాట్ నెంబర్ 85లో అక్రమ నిర్మాణం జరుగుతుంది. సదరు నిర్మాణదారుడు రాజుల రామారం పట్టణ ప్రణాళిక విభాగం నుండి జీ G+2 నిర్మాణానికి అనుమతి తీసుకొని, ఆపై అదనంగా మరో అంతస్తు నిర్మాణంతోపాటు గ్రౌండ్ ఫ్లోర్ పూర్తిస్థాయిలో కమర్షియల్ స్పేస్ గా నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం పై అనేక ఫిర్యాదులు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలు గచ్చిగా జరుగుతున్న బాలాజీ లేఔట్ లో అధికారులు పర్యవేక్షణ లోపమా.. లేక లంచాల మత్తులో ఉన్నారా ఉన్నారా అని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే వారి ప్రతిష్ట పెరిగేదని ప్రజలు పేర్కొంటున్నారు.

అలాకాకుండా కేవలం అక్రమ నిర్మాణానికి పర్యవేక్షణ లేక అందినంతవరకు ముడుపులు తీసుకొని మౌన మంత్రం వాయిస్తున్నట్లు తెలుస్తోంది.

### ప్రభుత్వానికి భారీ నష్టం !

గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతూ ఉన్నాయి. అయితే ఇలా పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు కొనసాగడం వలన ప్రభుత్వ ఆర్థిక ఖజానాకు భారీ గండి పడుతోందని విశ్లేషకులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎందుకంటే చాలామంది బిల్డర్లు, యజమానులు పట్టణ ప్రణాళిక విభాగం నుండి నామమాత్రపు అనుమతులు తీసుకొని ఆ తర్వాత కమర్షియల్ స్పేస్ గా నిర్మాణాలు చేస్తున్నారు. వాస్తవానికి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ స్పేస్ గా నిర్మాణం చేస్తుంటే అట్టి నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ సదరు అధికారులు మాత్రం తమకేం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

### అధికారులు ప్రయత్నిస్తే కట్టడి చేయొచ్చు..!

సర్కిల్ 26 గాజులరామారం పరిధిలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పెద్దగా సీరియస్ గా తీసుకుంటున్నట్లు ఎక్కడ కనిపించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు అక్రమ నిర్మాణాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నిర్మాణదారులకు, భవన నిర్మాణ బిల్డర్లకు ఒకటికి రెండు మార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం వలన అక్రమ నిర్మాణాలు తగ్గే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. గాజులరామారంలోనే పైలెట్ ప్రాజెక్టుగా అధికారులు భావించి ఒక నెలరోజుల పాటు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే ముమ్మందు అక్రమ నిర్మాణాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు . ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగం అధికారంలో బాలాజీ లేఔట్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవడంతో పాటు, అలాంటి అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.



## గుడి వద్ద పోలీసులును చూసి కారు వదిలేసి పరార్



**హైదరాబాద్:** రాష్ట్రంలో తెలంగాణ తిరుపతిగా పేరుందిన యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ప్రజల ఇలవేల్పుగా వెలుగుందుతున్నాడు. కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఇటీవల కాలంలో భక్తుల తాకిడి ఎక్కువైంది. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని సాధారణ రోజుల్లో 30 వేలకు పైగా.. శని, ఆదివారం, సెలవు దినాల్లో 50 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు యాదగిరిగుట్టకు వస్తున్నారు.లడ్డు, పులిహోర, దద్దోజనం, చెక్కర పొంగళి, బెల్లం పొంగళి, క్షీరాన్నం, కేసరిబాత్, సిరా, కీర్, జిలేబి, లడ్డూ, వడ, కారా బూంది, దోశ, శొండెలు, బజ్జీలు, చక్క శీతలం, వడపప్పు, కట్టె పొంగళి వంటి బోగాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తారు. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శించుకున్న భక్తులు లడ్డు, పులిహొరలను మహా ప్రసాదంగా భావిస్తుంటారు. ఈ ప్రసాదాలను ఇంటికి తీసుకువెళ్లి కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తుంటారు.శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఉద్యోగులతోపాటు మరికొందరు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా పని చేస్తున్నారు. స్వామి వారి సన్నిధిలో పనిచేసే మధు, గణేష్ అనే ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించారు. ప్రసాదాలకు వినియోగించే పదార్థాలపై అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మధు గణేష్‌లు కన్నేశారు. స్వామి వారి నైవేద్యం, ప్రసాదాలకు వినియోగించే పదార్థాలను గుట్టుచప్పుడు కాకుండా తరలించే ప్రయత్నం చేశారు. ఇంకేముంది.. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కారులో కొండపైకి వచ్చి స్వామి వారి పోటు శాలకు పక్కన ఉండే స్టోరేజీ వద్దకు చేరుకున్నారు. కొండపైన ప్రసాద తయారీ కేంద్రం నుండి చింతపండు బస్తాల చోరీకి యత్నించారు. కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు తెచ్చి కారులో తరలించేందుకు సిద్ధమయ్యారు.అదే సమయంలో పెట్రోలింగ్‌కు వచ్చిన పోలీసులను చూసి కారు, చింతపండు బస్తాలను వదిలేసి పారిపోయారు. కారులోని 10 చింత పండు బస్తాలను స్వాధీనం చేసుకున్న ఎస్పీఎఫ్ పోలీసులు పారిపోతున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మధు, గణేష్‌లను పట్టుకున్నారు. ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చింతపండు బస్తాలను దొంగిలించే సమయంలో రికార్డు కాకుండా ఉండేందుకు సీసీ కెమెరాల వైర్లను తొలగించారని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశామని, ఈ చేతివాటం వెనుక మిగిలిన ఆలయ ఉద్యోగుల హస్తం ఏమైనా ఉందా అనే కోణంలో శాఖపరమైన విచారణ కూడా నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. గతంలో ఇటువంటి ఘటనలు జరిగాయా, రాత్రిపూట ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కొండపైకి ఎలా వచ్చారు..? ఎస్పీఎఫ్ సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా అనే కోణంలో కూడా విచారణ జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలకు ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ నోటిఫికేషన్





**హైదరాబాద్, మే 28:** రాష్ట్రంలోని పలు నర్సింగ్ కళాశాలల్లో.. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఎస్సీ నర్సింగ్ (నాలుగేళ్ల) కోర్సులో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆయా కాలేజీల్లో అందుబాటులో ఉన్న కన్వీనర్, యాజమాన్య కోటా సీట్ల భర్తీకి సంబంధించి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు మే 28 నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. జూన్ 20, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. అలాగే 90007 80707, 80082 50842 పోన్ నంబర్లను కూడా సంప్రదించవచ్చు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 8 రోజులుగా నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ 2025 పరీక్షలు మే 27తో ప్రశాంతంగా ముగిసిశాయి.

## బేగంపేటలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తి..




**బేగంపేట:** సిటీలో మరోసారి డ్రగ్స్ విక్రయాలు కలకలం రేపాయి. బేగంపేట వద్ద డ్రగ్స్ తరలిస్తున్న కరన్ పరమార్ అనే వ్యక్తిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులు అరెస్ట్ చేశారు. నిందితుడు వ్యాపారవేత్త అని తెలిసింది. అతడి వద్ద నుండి 19.36 గ్రాముల కొకైన్, 6.77 గ్రాముల ఎంజీ కుష్ స్వాధీనం చేసుకున్నారు. గోవాకు చెందిన సంతోష్ జాదవ్ నుంచి ఈ డ్రగ్స్ కొరియర్ ద్వారా తెప్పించి నగరంలో సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.నిందితుడు గతంలో కూడా డ్రగ్స్ క్రయవిక్రయాల్లో పాల్గొన్నట్లు సమాచారం. కరణ్ నుంచి గతంలో డ్రగ్స్ కొనుగోలు చేసిన ఇతర వ్యక్తులను ట్రాక్ చేసేందుకు దర్యాప్తు సాగుతోంది. ఈ కేసు ద్వారా డ్రగ్స్ వ్యాపారం యువతను లక్ష్యంగా చేసుకుంటూ, నగరాలలో ఎలా విస్తరిస్తుందో స్పష్టమవుతోంది. డ్రగ్స్ విక్రయానికి సంబంధించి, కొన్ని ముఠాలు యువతను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. మిగతా సంబంధిత వ్యక్తులపై కూడా విచారణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.


## పోస్టల్ సర్వీసుల్లో రెండు కొత్త డిజిటల్ సేవలు




**హైదరాబాద్ :** 'డిజిపిన్' మరియు 'పిన్ కోడ్' వెబ్ ప్లాట్‌ఫామ్‌లను ప్రారంభించిన పోస్టల్ విభాగం, డిజిటల్ చిరునామా మరియు సేవా డెలివరీలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. తపాలా శాఖ మంగళవారం రెండు కొత్త డిజిటల్ సేవలను ప్రారంభించింది. 'నో యువర్ డిజిపిన్', 'నో యువర్ పిన్ కోడ్'. సేవలను అందు బాటులోకి తీసుకువచ్చింది. ఈ సేవలు దేశంలో డిజిటల్ అడ్రస్సింగ్, ఖచ్చితమైన పోస్టల్ సేవలను సులభతరం చేసేలా వీటిని తీసుకువచ్చింది.దేశంలోని ప్రతి పౌరుడిని డిజిటల్‌గా అనుసంధానించడానికి, మెరుగైన సేవలను అందించడానికి ఈ చొరవ తీసుకున్నట్లు పోస్టల్ శాఖ కార్యదర్శి వందిత కౌల్ తెలిపారు. ఇది డిజిటల్ ఇండియా వైపు పోస్టల్ శాఖ పెద్ద చొరవ.డిజిపిన్ అనేది మొబైల్ స్థానానికి లింక్ చేయబడిన కొత్త డిజిటల్ చిరునామా. దీనిని ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసింది.

# తిరుమల మెట్ల మార్గంలో చిరుతల కట్టడికి టీటీడీ నిర్ణయాలు

**తిరుమల:** తిరుమలలోని అలిపిరి, శ్రీవారి మెట్లమార్గాలు, ఘాట్ రోడ్లల్లో ఇటీవలి కాలంలో వన్యమృగాలు- ముఖ్యంగా చిరుతల సంచారం, వాటి కదలికలు పెరగడం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దృష్టి సారించారు. వాటి కట్టడికి, భక్తుల భద్రతపై నిర్ణయాలు తీసుకున్నారు.తిరుమలలోని గోకులంలో ఈ సమీక్షా సమావేశం ఏర్పాటైంది. టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామల రావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి ఇందులో పాల్గొన్నారు. టీటీడీ అటవీ, వివిధ విభాగాలతో పాటు తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలను తీసుకున్నారు.అలిపిరి మెట్ల మార్గంలో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది కేటాయించాలని నిర్ణయించారు. పరిస్థితులకు అనుగుణంగా వారిని ?అప్పటికప్పుడు అలిపిరి నడకదారి, శ్రీవారి మెట్టు, ఘాట్ రోడ్లలల్లో విధులు కేటాయిస్తారు. ఆరోగ్య విభాగం ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.టీటీడీ అటవీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్యం, విజిలెన్స్ శాఖలతో కలిసి అటవీ శాఖ సమన్వయంతో నడకమార్గంపై నిరంతరం జాయింట్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులు ఈ సందర్భంగా నిర్ణయించారు. వన్యప్రాణుల సంచారంపై తక్షణ, దీర్ఘకాలిక చర్యల రూపకల్పనలో వైల్డ్ లైఫ్



ఇన్ స్టిట్యూట్, అటవీ శాఖల సహకారం తీసుకున్నారు.? అలిపిరి మార్గాన్ని చిరుత రహిత ప్రాంతంగా మార్చడానికి కెమెరా ట్రాప్స్, స్మార్ట్ స్టిక్స్, బయో ఫెన్సింగులు, నెట్ గన్స్, హై ఫ్లాష్ టార్చ్ లైట్లు, పెప్పర్ స్ప్రేలు.. తదితర వస్తువులను రక్షణ పరికరాల వినియోగించేలా నిర్ణయం తీసుకున్నారు.? ?నిషేధిత ఆహార పదార్థాల అమ్మకాలపై దుకాణాలపై ఆంక్షలు విధించడం, వాటి యజమానులకు అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. అలిపిరి మెట్ల మార్గంలో రెండున్నర కిలో మీటర్ల పొడవు ఉన్న 7వ మైలు నుండి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు పటిష్ఠ భద్రత కల్పించడం, చిరుతలు- ఇతర వన్యప్రాణుల కదలికలపై నిఘా ఉంచనున్నారు. ?ప్రతి నెల మానవ-వన్యప్రాణి ఘర్షణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళికల పురోగతిని సమీక్షిస్తారు.ఈ సమావేశంలో వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్ కృష్ణమూర్తి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, డీఎఫ్ఓ వివేక్ ఆనంద్, టీటీడీ డీసీఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో సోమన్ నారాయణ, వెంకటేశ్వరులు, ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్, వీజీవో సురేంద్ర, అలిపిరి ఏవీఎస్ఓ రమేష్ కృష్ణన్ పాల్గొన్నారు.రెండు రోజుల కిందటే అలిపిరి కాలిమార్గంలో చిరుత సంచరించిన విషయం తెలిసిందే. 350వ మెట్టు సమీపంలో భక్తులు చిరుతను గుర్తించారు. భయంతో భక్తులు పరుగులు తీశారు. టీటీడీ భద్రత సిబ్బంది- అలిపిరి మెట్ల మార్గంలో భక్తులను గుంపులు గుంపులు పంపించారు.భక్తులు ఒంటరిగా కొండపైకి వెళ్లొద్దని సూచించారు. గుంపులుగా మాత్రమే వెళ్లాలని కోరారు. 12 సంవత్సరాలలోపు వయస్సున్న వారిని ఈ మార్గంలో అనుమతించకూడదని ప్రాథమికంగా నిర్ణయించారు. భక్తుల భద్రత కోసం టీటీడీ అటవీ విభాగం సిబ్బంది అలిపిరి నడకమార్గం పొడవునా పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు.

## టీం లోకేశ్ లో ఎవరెవరు ఉంటారు 'మహా' మార్పులే టాక్ ఆఫ్ ద ఏపీ

**అమరావతి:** మహానాడుతో టీడీపీలో భారీ మార్పులపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. యువనేత లోకేశ్ ను పార్టీ భావినేతగా ఈ వేడుక ద్వారానే ప్రకటిస్తారని అంటున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబును మరోమారు ఎన్నుకున్నా.. ఇక నుంచి పార్టీకి లోకేశ్ అన్నీతానై నడిపిస్తారనేది టీడీపీ వర్గాల టాక్. అంతేకాకుండా టీడీపీ ఆవిర్భావం నుంచి కొన్నిపదవుల్లో కొనసాగుతున్న వారు రిటైర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా పార్టీలో అత్యంత ప్రధానమైన పొలిట్ బ్యూరోను సమూలంగా ప్రక్షాళించి యువరక్తాన్ని ఎక్కిస్తారని అంటున్నారు. దీంతో టీడీపీ కొత్త జట్టుపై రకరకాల అంచనాలు వ్యక్తమవుతున్నాయి.భావినేత లోకేశ్ టీంలో ఎవరు ఉంటారనేది మాత్రమే ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. ఇదే టాపిక్ టాక్ ఆఫ్ ద ఏపీగా ఉంది. ఎందుకంటే 94 శాతం స్ట్రైక్ రేట్ తో గత ఎన్నికల్లో విక్టరీ కొట్టిన టీడీపీ కూటమి రాష్ట్రం నలుమూలలా అత్యంత బలమైన రాజకీయ శక్తిగా అవతరించింది. మరోవైపు ప్రతిపక్ష వైసీపీ వలసలతో కుదేలవుతోంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని మరో 30 ఏళ్లు పాలిస్తామని చెప్పుకుంటున్న టీడీపీ.. అందుకు అవసరమైన శక్తిని కూడదీసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఏ పార్టీ అయిన పది కాలాలు పనిచేయాలంటే సమర్థ నాయకత్వం అత్యంత అవసరం. ప్రస్తుతం చంద్రబాబు రూపంలో టీడీపీకి సమర్థుడైన రాజకీయ చాణక్యుడు ఉన్నారు. అందుకే 43 ఏళ్ల టీడీపీ ప్రస్థానంలో 30 ఏళ్లుగా ఎటువంటి ఆటంకం లేకుండా చంద్రబాబు పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.ఇక 75 వసంతాల చంద్రబాబు ప్రస్తుతం యాక్టివ్ గా ఉన్నప్పటికీ ఆయన వయసు, పార్టీ భవిష్యత్తు దృష్ట్యా లోకేశ్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ ఎక్కువగా



వినిపిస్తోంది. అంతేకాకుండా పార్టీలో చంద్రబాబు సహచరులు కూడా తమ పదవులను వీడాలని యువతరం కోరుతుంది. ప్రస్తుతం టీడీపీలో పదవులు, బాధ్యతల బదిలీ తప్పనిసరిగా చేయాలని అంటున్నారు. దీంతో పొలిట్ బ్యూరోలో అత్యంత సీనియర్లు అయిన అశోక్ గజపతిరాజు, యనమల రామక్రిష్ణుడు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అయ్యన్నపాత్రుడు, కేఈ క్రిష్ణమూర్తి వంటి నేతలు స్వచ్ఛందంగా తప్పుకుని యువతరానికి అవకాశం ఇవ్వాలంటున్నారు.అయితే 43 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతున్న వీరికి ఇప్పుడు ఎలాంటి స్థానం కల్పిస్తారన్న ప్రశ్నతోపాటు వీరి స్థానంలో పార్టీ బాధ్యతలు తీసుకునే నేతలు ఎవరెవరు? అన్న ప్రశ్న ప్రధానంగా వినిపిస్తోంది. ఇటు శ్రీకాకుళం నుంచి అటు చిత్తూరు వరకు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీకి బలమైన నాయకత్వం ఉంది. అయితే రాష్ట్రస్థాయిలో పార్టీని నడిపడంతోపాటు సంక్షోభాలను ఎదుర్కోవడం, చిక్కుముడులను తప్పించడం, కార్యకర్తలకు మార్గదర్శిగా నిలవడం, అధినేతకు, భావినేతకు నమ్మకస్తులుగా ఉండేవారికి మాత్రమే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.ఇలాంటి వారు ఎవరెవరు? అంటూ పార్టీ పెద్దలు ఇప్పటికే ఆరా తీశారు. ఈ మహానాడులో వారి పేర్లు ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. పార్టీ పొలిట్ బ్యూరోలోకి కొత్తగా ఎంట్రీ ఇచ్చేనేతల పేర్లలో కొన్ని విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. వాటిలో శ్రీకాకుళం నుంచి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, గౌతు శిరీష, విజయనగరం నుంచి మాజీ మంత్రి సుజయ క్రిష్ణ రంగారావు, విశాఖ నుంచి గంటా శ్రీనివాస్, గోదావరి జిల్లాల నుంచి జ్యోతుల నవీన్, సాన సతీశ్, పుట్టా మహేశ్ కుమర్, క్రిష్ణా నుంచి దేవినేని ఉమామహేశ్వరరావు, బుద్ధా వెంకన్న పేర్లు వినిపిస్తున్నాయి.అదేవిధంగా గుంటూరుకు చెందిన కోడెల శివరామ్, కోవెలమూడి రవీంద్ర, లావు శ్రీక్రిష్ణదేవరాయులు, ప్రకాశం జిల్లా నుంచి దామచర్ల సత్య, నెల్లూరు నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వంటివారి పేర్లు లోకేశ్ జట్టులో ఉండే అవకాశం ఉందంటున్నారు. అదేవిధంగా రాయలసీమ ప్రాంతం నుంచి బైరెడ్డి శబరి, రెడ్డప్పగారి మాధవీరెడ్డి, పరిటాల శ్రీరామ్, జేసీ పవన్ కుమార్ రెడ్డి లేదా అస్మిత్ రెడ్డి వంటివారికి పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందంటున్నారు.పార్టీలో ఇటు యవతరం, అటు వృద్ధనేతలను సమన్వయం చేసేలా కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అధినేత చంద్రబాబు అధ్యక్షతన ఉన్న జాతీయ, రాష్ట్ర కార్యవర్గాల్లో 65 ఏళ్లు పైబడి వారిని తప్పించి వారి స్థానంలో 35 నుంచి 55 ఏళ్ల మధ్య వయసు ఉన్న నేతలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని టీడీపీ హైకమాండ్ ఆలోచిస్తోందని చెబుతున్నారు. దీంతో లోకేశ్ జట్టులో ఆసక్తి అందరిలో కనిపిస్తోంది.


## కమల్ హాసన్‌కు కన్నడ చరిత్ర తెలియదా సీఎం సిద్ధరామయ్య ఫైర్



**కర్ణాటక:** 'లోకనాయకుడు' కమల్ హాసన్ ఇటీవల కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో పెద్ద వివాదానికి దారితీశాయి. కన్నడ భాష తమిళం నుంచే పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన ఈ వ్యాఖ్యలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పరోక్షంగా విమర్శలు గుప్పించారు. కన్నడ భాషకు ఉన్న గొప్ప చరిత్ర గురించి కమల్‌కు తెలియదంటూ ఎద్దేవా చేశారు. "కన్నడ భాషకు గొప్ప చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్, అతనికి ఆ విషయం తెలియదు" అని కమల్ హాసన్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ఈ వ్యాఖ్యలు కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి.ఈ వివాదం మరింత తీవ్రమైంది. కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర కూడా కమల్ హాసన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కమల్ హాసన్ తన మాతృభాషను కీర్తించే ప్రయత్నంలో కన్నడ భాషను అగౌరవపరిచారని ఆయన పేర్కొన్నారు. కమల్ హాసన్ తన అప్ కమింగ్ మూవీ 'థగ్ లైఫ్' ఆడియో లాంచ్ సందర్భంగా చెన్నైలో మాట్లాడుతూ.. కన్నడ నటుడు శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కమల్ హాసన్ మొదట తమిళ భాషపై తన లోతైన అనుబంధాన్ని వ్యక్తం చేస్తూ ఉయిరే ఉరవే తమిళ్ (నా ప్రాణం, నా కుటుంబం తమిళం) అని అన్నారు.అదే వేదికపై ఉన్న శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి, "నటుడు శివరాజ్‌కుమార్ నా కుటుంబ సభ్యుడు, మరొక రాష్ట్రంలో నివసిస్తున్నాడు. మీ భాష తమిళం నుంచే పుట్టింది. కాబట్టి మీరు కూడా ఆ వరుసలో చేరిపోయారు" అని కమల్ హాసన్ వ్యాఖ్యానించారు.

# విదేశీ విద్యార్థులకు కొత్త సవాల్


**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన విధానాలతో గందరగోళంలో ఉన్న విదేశీ విద్యార్థులకు ఇప్పుడు మరో దిగులు పట్టుకుంది. అదే సోషల్ మీడియా వెట్టింగ్! విదేశీ విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాల తనిఖీపై అగ్రరాజ్యం మరింత దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా విద్యార్థి వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది.-ఇంతకీ ఏంటీ సోషల్ మీడియా వెట్టింగ్?వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయడాన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన




తర్వాతే వీసా మంజూరు చేస్తారు. దీనిపై ప్రస్తుతం అమెరికా సన్నాహాలు చేపట్టింది. అప్పటివరకు విద్యార్థులకు వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్లను నిలిపివేశారు.-ఎలా చేస్తారు?దీనిపై అమెరికా విదేశాంగ శాఖ ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. అయితే ఉగ్రవాదులను నియంత్రించడం, యూదు వ్యతిరేకతను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఈ తనిఖీ చేయనున్నట్లు అగ్రరాజ్యం వెల్లడించింది. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని మరింత క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది.గతంలో కొంతమంది విద్యార్థులు, ప్రొఫెసర్ల సోషల్ మీడియా సంగతి తెలిసిందే.

# ఇంటి ప్రాంగణంలోని కారుపై ఎర్రటి టవల్.. డౌట్ వచ్చి ఏంటని చూడగా


**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరం శివారు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మావోయిస్టు బెదిరింపుల కేసు అచ్చం సినిమా తరహాలో ఉంది. డబ్బులకు ఆశపడి ఇంటి యజమానికి బెదిరింపు లేఖ రాశారు. అది కూడా సదాసీదా లేఖ కాదు. మావోయిస్టుల పేరుతో లేఖను రాశారు. మావోయిస్ట్ దళ సభ్యుడు శంకరన్న పేరుతో ఈ లేఖ ను రాశారు. దీనిపై విచారించిన పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని వీరు ఫేక్ మావోయిస్టులుగా తేల్చారు.ఈ వ్యవహారం కొద్ది రోజుల క్రితం షాపూర్‌లో ఉన్న కూనా రవీందర్ గౌడ్‌కు ఒక బెదిరింపు లేఖ రావడంతో మొదలైంది. ఆ లేఖ మావోయిస్టుల పేరుతో రాసినట్లు ఉంది. దీనిని రవీందర్ గౌడ్ తన ఇంటి ప్రాంగణంలోని కారుపై ఉంచారు. కారుపై ఎర్రటి టవల్‌ను ఉంచి దాని కింద లేఖ పెట్టడం ద్వారా అది నిజమైన మావోయిస్టుల చర్యలా కనిపించేలా చూశారు. ఈ తతంగాన్ని గమనించిన రవీందర్ గౌడ్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఆ లేఖలో తీవ్రతరమైన బెదిరింపులు ఉన్నాయి. 50 లక్షల రూపాయల డబ్బు ఇవ్వకపోతే, అతని కుమారుడిని చంపేస్తామని, అంతే కాకుండా అతని ఇంటిని కూల్చేస్తామని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా, తమ వద్ద బాంబులు ఉన్నాయని, అవి అమర్చి పేలుస్తామని హెచ్చరించారు. ఒకవేళ పోలీసులకు ఫిర్యాదు చేస్తే మరింత కఠినంగా వ్యవహరిస్తామని వార్నింగ్ ఇచ్చారు. దీంతోపాటు బెదిరింపులకు పాల్పడినందుకు శ్రీకాకుళం నుండి బాంబులు సైతం తీసుకొచ్చామని లేఖలో పేర్కొన్నారు.నిందితుల బెదిరింపులపై జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు రవీందర్ గౌడ్. ఈ కేసు నమోదు చేసిన తర్వాత, జీడిమెట్ల పోలీసులు ఈ విషయంలో మరింత లోతుగా దర్యాప్తు



చేపట్టారు. విచారణలో, రవీందర్ గౌడ్ ఇంట్లో అద్దెకు నివసిస్తున్న వ్యక్తి ఒకరు అనుమానస్పదంగా ఉన్నట్లు గుర్తించారు. అద్దెకు ఉంటున్న ఎర్రంశెట్టి రాజుతో పాటు అతని మిత్రుడు కందురెళ్ళి రాజు ఈ కుట్రలో భాగస్వామిగా ఉన్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఇద్దరూ కలిసి ఈ మావోయిస్టు ముసుగులో బెదిరింపులు చేయాలని కుట్ర పన్నినట్లు నిర్ధారణ అయింది. ఈ కుట్ర వెనుక వారి ఉద్దేశ్యం పూర్తిగా ఆర్థిక లాభం పొందడమే అని పోలీసులు తెలిపారు. వారు భయపెట్టి డబ్బు వసూలు చేయాలన్న ప్రయత్నంతో నకిలీ మావోయిస్టుల్లా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.బెదిరింపులకు మరింత నిజమైన రూపం ఇవ్వాలనే ఉద్దేశంతో, వారు శ్రీకాకుళం జిల్లా నుండి నాటు బాంబులను తెచ్చుకోవడం మరింత దురుద్దేశాన్ని స్పష్టంగా చూపించింది. నాటు బాంబులు అంటే సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో తయారయ్యే దేశీయ తయారీ పేలుడు పదార్థాలు.

## ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శుక్రవారం వేలం పాట

### ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి: మే 28,** :అక్రమ నాటుసారా, బెల్లం సరఫరా చేసి పట్టుబడిన వాహనాలను వేలం పాట వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వచ్చే శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఎక్సైజ్ కార్యాలయం నందు కల్వకుర్తి సర్కిల్ పరిధిలో ఎక్సైజ్ నేరంలో పట్టుబడిన వాహనాల వేలంపాట ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. నేరాలలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు,త్రి చక్ర వాహనాలు,ఫోర్ వీలర్ వాహనాలను వేలం వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు నిర్ణీత రుసుము డిపాజిట్ గా చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సీఐ కోరారు

## సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉరి వేసుకొని ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మే 28,**:చనిపోయిన వ్యక్తి వివరాలు : రెడ్డి అప్పలస్వామి మృతి చెందిన వ్యక్తి దివంగత సత్యం సాలూరు టౌన్ వాసి, వయస్సు 58 సంవత్సరాలు, కొప్పల వెలమ కులానికి చెందిన వ్యక్తి, రామ కాలనీ నివాసి, ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీ సాలూరు డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్నట్టు సమా చారం.ఫిర్యాదుదారు: రెడ్డి రామకృష్ణ స/ఓ సత్యం దివంగత, వయస్సు 69 సంవత్సరాలు, బంగారమ్మ కాలనీ టౌన్ సాలూరు.అతను కుటుంబ సభ్యులకు దూరంగా ఉన్నాడు. ఇటీవలి ఆరోగ్య సమస్యలే అతని ఆత్మహత్యకు ప్రాథమిక కారణాలు అని సాలూరు టౌన్ సీఐ బొమ్మిడీ అప్పలనాయుడు ఆర్టీఐ నిఘా న్యూస్ కు తెలిపారు.

## జీలకుంట గ్రామపంచాయతీ ఆవరణలో జరిగినటువంటి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**ఓదెల:మే 28** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో వాడేటువంటి యూరియా వాడకాన్ని తగ్గించాలని రసాయనక పురుగుమందుల వినియోగాన్ని ఎక్కువగా వాడుతున్నారని అదేవిధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరిగా భద్రపరచుకోగలరని తెలియజేశారు. అలాగే రైతులు చెట్లను నరికి వేస్తున్నారని దాని మూలంగా మనకు జరిగే నష్టాన్ని వివరించారు. వరి పంటలో మనం ఒక కిలో బియ్యం పండి ఇవ్వడానికి 2000- 3000 లీటర్ల నీటిని వాడుతున్నామని దానికి బదులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. పంట యాజమాన్య పద్ధతులు మెలకువలు నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో కునారం వ్యవసాయ పరిశోధన స్థానం శ్రీధర్, కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం గాయత్రి, వ్యవసాయ సహాయం సంచాలకులు, శ్రీనాథ్ హార్టికల్చర్ ఆఫీసర్ మహేష్ మరియు ఏఈఓ మౌనిక రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహణ



**వర్ధన్నపేట ప్రతినిధి :మే 28**
ప్రజల క్షేమం కోసం నిత్యం పాటుపడుతున్న సైనికుల సేవలు మరువలేనివని బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి ప్రధాన చంద్రశేఖర్ తివారి అన్నారు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర( సంఘటన) ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి , పా ల్గొని మాట్లాడారు వర్ధన్నపేట బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారువర్ధన్నపేట నియోజకవర్గ ప్రాంత నుండి ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ఆర్మీ జవాన్లకు ముగ్గురికి సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్ , మాజీ జిల్లా అధ్యక్షులు , ఎడ్ల అశోక్ రెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## ఘనంగా యుగపురుషుడు దివంగత నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 28,**:తెలుగువారి ఆత్మగౌరవం,ఖ్యాతి దశదిశలా చాటి తెలుగు వారి అభిమాన కథానాయకుడు,సామాన్య స్థాయి నుండి మొదలై తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు నిలిచి ఉండేలా ఘన కీర్తి సొంతం చేసుకున్నారు.ప్రతి ఏడాది మే 28 న ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా సాలూరు వెంకటేశ్వర సినిమా హాలు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి,ఇటీవల మృతి చెందిన అదాడ సత్తిబాబు గృహం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో కస్తూరి రామకృష్ణ,చింతగడ ఆనందరావు,కాళ్ళ శ్రీనివాసరావు, ఆదాడ సత్తిబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్ సావర్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి: రాజ్ కుమార్ రెడ్డి

### పేటలో వీర్ సావర్కర్ కు నివాళులు అర్పించిన రాజ్ కుమార్ రెడ్డి, కుర్మన్న



**నారాయణపేట: మే 28** :దేశంలో ఉన్న ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి జాతీయవాదాన్ని చాటిచెప్పిన మహా నాయకుడు వినాయక్ దామోదర్ వీర్ సావర్కర్ అని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. వీర్ సావర్కర్ 142వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీర్ సావర్కర్ విగ్రహానికి ఆర్ఎస్ఎస్ ప్రాంత ధర్మ జాగరణ్ విభాగ్ ప్రతినిధి కుర్మన్న, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర్ సావర్కర్ దేశానికి చేసిన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశం కోసం పోరాటం చేసిన మహనీయుల బాటలో ప్రతిఒక్కరూ పయనించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నాగురావు, నందుకుమార్, వెంకటరావు, అశోక్, చామకూర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ లో సవ్వాళ్ళ రాజకీయంసవాల్... ప్రతి సవాల్



**కాగజ్ నగర్:మే 28** :కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు కొనసాగుతున్నాయి. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు మంగళవారం నవాల్ విసిరారు. ఎమ్మెల్యే సవాల్ను కోనేరు స్వీకరించారు. బుధవారం ఉదయం 11 గంటలకు తుమ్మడి హెట్టి వద్ద బహిరంగ చర్చకు ఇద్దరు నేతలు, వారి అనుచరులు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే హరీష్ బాబు తుమ్మిడి హెట్టి వద్దకు వెళ్లకుండా ఆయన ఇంటి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు కోనప్ప, ఆయన అనుచరులను కూడా అడ్డుకున్నారు. తుమ్మడిహెట్టి ప్రాజెక్టుకు సంబంధించి నీళ్లు సిద్ధిపేటకు తరలిపోతుంటే కోనేరు కోనప్ప చూస్తూ ఊరుకున్నారని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు ఆరోపణలు చేశారు. తుమ్మిడి హెట్టి నుంచి ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించినా కోనప్ప మాట్లాడలేదని దుయ్యబట్టారు. కోనప్ప వల్లే సిర్పూరుకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంలో మాజీ ఎమ్మెల్యే కోనప్ప సైతం ఎమ్మెల్యేపై పలు
ఆరోపణలు చేశారు. తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ కట్టవద్దని గతంలో ఎమ్మెల్యే హరీష్ తల్లి ధర్నాలు చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరువురు నేతల మధ్య మాటల యుద్ధం జరిగింది. దీనిపై బహిరంగ చర్చకు వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సిద్ధమయ్యారు. తుమ్మడిహెట్టి ప్రాజెక్టు వద్దనే బహిరంగ చర్చ పెడతామంటూ ఇద్దరూ రెడీ అయ్యారు. అయితే, చర్చకు వెళ్లకుండా ఇద్దరినీ పోలీసులు అడ్డుకున్నారు. ప్రస్తుతం కోనప్ప ఇంటి వద్ద పోలీసులు మోహరించారు.

## యోగా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన యోగా మాస్టర్ పరంగి రవి




**హైదరాబాద్ : మే 28,** : ఆయుష్ యోగా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అనగా బుదవారం ఉదయం (28మే 2025) హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో ఆయుర్వేద డిస్పెన్సరీలో యోగా మాస్టర్ గా పని చేస్తున్న పరంగి రవి బ్యాండ్ లైన్ క్రీడా స్థలంలో స్థానికులతో కలిసి మొక్కలు నాటి , వారికి యోగా తరగతులు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం ఖచ్చితంగా యోగా సాధన చేయాలి అని , స్థానికులకు ఆరోగ్యం పట్ల అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బీట్ల చంద్రకాంత్ , రేణుక , విద్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ సమైక్య సభ్యులకు రూ.27 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులు అందచేత

**-చెన్నారావుపేట, నెక్కొండ మండలాల మహిళ సమైక్య సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**




**నర్సంపేట నియోజకవర్గం: 28 మే**
వరంగల్ జిల్లా,నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట, నెక్కొండ మండలాల మహిళ సమైక్య సభ్యులకు రూ.27 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అందజేశారు.ఈ మేరకు బుధవారం చెన్నారావుపేట, నెక్కొండ మండల కేంద్రాలలోని రైతు వేదికలో నిర్వహి ంచిన మహిళా సమాఖ్య సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పాల్గొని చెన్నారావుపేట మండల మహి ళలకు రూ.12 కోట్ల రూపాయలు, నెక్కొండ మండల మహిళలకు రూ.15 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ: మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట, నెక్కొండ మండలాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలో అధిక ఫీజులు నియంత్రించాలి



**హన్మకొండ : మే 28,** : ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలని హన్మకొండ డిఇఓ వాసంతి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.నగరంలో ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల్లో, విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజుల పేరిట లక్షలు రూపాయలు దండుకుంటున్న యాజమాన్యాలు. ప్రస్తుతం చదువుకునే పరిస్థితి లేదు. అధిక ఫీజులు తీసుకోవడం వల్ల ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు దూరమవుతుంది.ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్లు వివిధ రకాల, ఐఐటి,మెడికల్, సీబీఎస్ఈ సివిల్ వివిధ రకాలను జోడిస్తూ విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అధిక ఫీజులను నియంత్రణ చేసి, ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్ చేస్తున్నాం.అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యా శాఖ మంత్రి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కాడపాక రాజేందర్, ఎన్ఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు జరిపోతుల వంశీకృష్ణ. కోట రమేష్, నాగారం మణి తేజ తదితరులు పాల్గొన్నారు.

## విపరీతంగా జుట్టు రాలుతుందా? అయితే ఈ రెమిడీస్ ట్రై చెయ్యండి



జుట్టు మనిషి అందాన్ని మరింత ఇనుమడింప చేస్తుంది. అటువంటి జుట్టు రాలిపోతున్న సమస్య ఇప్పుడు చాలా ఎక్కువగా పెరిగిపోయింది. ఎవరు చూసినా జుట్టు రాలిపోతోందని తెగ బాధపడుతున్నారు. జుట్టు రాలకుండా ఉండాలంటే ఏం చేయాలి? ఏం చేస్తే మనం ఆరోగ్యకరమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు? ఈ ప్రశ్నలు ప్రతి ఒక్కరిని ఆలోచించేలా చేస్తున్నాయి.జుట్టు రాలటానికి అనేక కారణాలుఅయితే జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఒత్తిడి జుట్టు రాలడానికి ముఖ్యమైన కారణం. అంతేకాదు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న, జన్యుపరమైనటువంటి కారణాలు ఉన్న, హార్మోన్లలో అసమతుల్యత, థైరాయిడ్ సమస్యలు, విటమిన్ల లోపం, ఐరన్ లోపం వంటి సమస్యలు ఉన్న జుట్టు రాలిపోతుంది. కొన్ని రకాల మందులను వినియోగించే వారికి కూడా జుట్టు రాలే సమస్య ఎక్కువగా ఉంటుంది.జుట్టు రాలిపోతున్న సమస్యను నివారించడం కోసం చాలామంది రకరకాల నూనెలను వాడుతూ ఉంటారు. అయితే నూనెలకు బదులుగా జుట్టు రాలే సమస్యను నివారించడానికి మంచి ఆహారం తీసుకోవడం అవసరం. ప్రోటీన్లు, ఐరన్, విటమిన్లు సమృద్ధిగా ఉండే సమతుల ఆహారాన్ని తీసుకోవడం వల్ల జుట్టు రాలే సమస్యను నివారించవచ్చు. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి నూనెలతో తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలే సమస్య నివారణ అవుతుంది. ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ విషయాల్లో జుట్టు ఆరోగ్యం కోసం జాగ్రత్తయోగా, ధ్యానం వంటి పద్ధతుల ద్వారా కూడా జుట్టు రాలే సమస్యను నివారించవచ్చు. మనం ఉపయోగించే సబ్బులు,
షాంపూల వల్ల కూడా జుట్టు రాలే సమస్య వస్తుంది కాబట్టి, వీటి విషయంలో కూడా జాగ్రత్తగా ఎంపిక చేసుకొని జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఇక జుట్టు స్ట్రెయిటనింగ, కర్లింగ్ వంటి చర్యలతో కూడా జుట్టుకు హాని కలుగుతుంది.ఇంట్లోనే సహజసిద్ధమైన ఉల్లి రసాన్ని, తలకు బాగా పట్టించి 15 నిమిషాల పాటు మసాజ్ చేసుకుంటే జుట్టు రాలడం తగ్గి, మళ్లీ జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. అదేవిధంగా బియ్యం కడిగిన నీళ్లను తలకు బాగా పట్టించి, 15 నిమిషాల తర్వాత జుట్టు కడుక్కుంటే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది.

## రోహిణీ నక్షత్రంలోకి బుధుడు... ఈ రాశుల పంట పండింది



గ్రహాల రాకుమారుడు బుధుడు ఎప్పటికప్పుడు తన రాశులతోపాటు నక్షత్రాలను కూడా మారుస్తుంటాడు. ఈనెల 28వ తేదీన బుధుడు రోహిణీ నక్షత్రంలోకి సంచారం చేశాడు. తెలివితేటలకు, మేధస్సుకు, తర్కానికి, జ్ఞానానికి కారకుడైన బుధుడి సంచారం కొన్ని రాశులపై సానుకూల ప్రభావాన్ని చూపుతుండగా మరికొన్ని రాశులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. బుధుడు రోహిణీ నక్షత్రంలోకి ప్రవేశించడంవల్ల ఏయే రాశులు, ఏవిధంగా ప్రభావితమయ్యాయనే విషయాన్ని తెలుసుకుందాం.సింహ రాశివ్యాపారస్తులకు ఈ సమయం చాలా అనుకూలంగా ఉంటుంది. లాభాలద్వారా వచ్చిన డబ్బును దుబారా చేసే అవకాశం ఉంది. అలా కాకుండా ఇతర వ్యాపారాల్లో పెట్టుబడిగా పెడితే భవిష్యత్తులో మంచి రాబడి వస్తుంది. వాటిల్లో కూడా లాభాలుంటాయి. కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం నెలకుంటుంది. ఉద్యోగస్థులకు కొత్త ఉద్యోగాల అవకాశాలు తలుపుతడతాయి. ఆర్థికంగా ఇబ్బందులుండవు. పరిస్థితి చాలా నిలకడగా ఉంటుంది.దాంపత్య జీవితంలోని మాధుర్యాన్ని అనుభవిస్తారు. ప్రేమ, శాంతి, సుఖసంతోషాలకు ఇది మంచి సమయం. ఉద్యోగంలో విజయాన్ని సాధిస్తారు. పై అధికారుల నుంచి మద్దతు లభిస్తుంది. వేతనం పెరుగుతుంది.

## గురు బలంతో ఇల్లు, కారు కొనే రాశులు వీరే



గ్రహాలు నిర్దిష్ట సమయంలో ఒక రాశి నుంచి మరో రాశికి సంచారం చేస్తుంటాయి. ఇలా సంచారం చేసే క్రమంలో కొన్ని రాశులకు మంచి ఫలితాలు, మరికొన్ని రాశులకు వారి కర్మల ప్రకారం ప్రతికూల ఫలితాలను ప్రసాదిస్తుంటాయి. దేవతల గురువైన బృహస్పతి జాతకంలో అనుకూలంగా ఉంటే అన్నీ సమకూరతాయి. ఆధ్యాత్మికతకు, జీవిత లక్ష్యాన్ని చేరుకునేందుకు, సంతానానికి, శ్రేయస్సుకు, అదృష్టానికి, వివాహానికి కారకుడు గురుడు. నవగ్రహాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంటుంది. జ్ఞానాన్ని ప్రసాదించే బృహస్పతి కర్కాటక రాశిలోకి ప్రవేశించబోతున్నాడు. దీనివల్ల ఏయే రాశులకు బాగా కలిసిరానుందనే వివరాలను తెలుసుకుందాం.ధనుస్సు రాశిఈ రాశివారి వైవాహిక జీవితం చాలా సుఖంగా ఉంటుంది. సంతోషంగా భార్యాభర్తలు జీవిస్తారు. జీవిత భాగస్వామి సలహా సంప్రదింపులతో చేసే పనుల్లో ఆర్థికంగా విజయాన్ని అందుకుంటారు. జీవితంలో వృత్తి పరంగా, వ్యాపార పరంగా ఉన్నతస్థాయికి చేరుకుంటారు. కొత్తగా ఇంటిని కొనుగోలు చేస్తారు. అలాగే వాహనాన్ని కూడా కొనుగోలు చేస్తారు. నవగ్రహాలకు ప్రదక్షిణ చేయడంతోపాటు గురువును పూజించడంవల్ల మరిన్ని మంచి ఫలితాలు కలుగుతాయి.
ఒకరకంగా చెప్పాలంటే వీరికి అదృష్టం అనేది దరిద్రం పట్టినట్లు పట్టుకుంటుంది.

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి !

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల ను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశువుల పెంపకంపైనా శ్రద్ద పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నిచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్దిలో భాగస్వామ్యం కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందునుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. రైతులు చెమటోడ్చి పంటలు పండిస్తున్నా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానం లో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమధనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందించింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్టపోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ది చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా,యావద్దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్దిలో సాధించిన మైలురాయిగా చూడాలి. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలి పోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతుభరోసా పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలను ఈదాల్సి వస్తోంది.



అన్నింటికి మించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కకపోవడం, సకాలంలో కొనుగోళ్లు చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండని కూడా సూచించారు. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టాలి. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. అప్పుడే కొన్ని సమస్యలయినా తీరుతాయి. రైతులకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం, కూలీల సమస్యను అధిగమించడం కూడా ముఖ్యం.

---

## ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత

### కార్మికులను కాపాడుకోవడమూ ముఖ్యమే



**హైదరాబాద్,మే28:** నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. ఆర్టీసీ రక్షణతో పాటు,కార్మికులు పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకిరాకున్నానస్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం. నిబద్దతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు–పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య టెస్టుల ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందన్నారు. అలాగే, మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పని భారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని.. సాంకేతిక కారణాల వల్ల నియామక పక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయి.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని వీసీ సజ్జనార్ చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వీసీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

---

## అస్తవ్యవస్తంగా ముంబై డ్రైనేజీ వ్యవస్థ

- భారీ వర్షం పడితే సముద్రం తలపించేలా వీధులు
- పాలకులు చిత్తశుద్ది లోపంతో ప్రజలకు అవస్థలు




**ముంబై,మే28:**ముంబై మహానగరంలో ఏటా వర్షాలు వస్తే నరకం చూడాల్సిందే. చిన్నపాటి వర్షం అయినా చిగురుటాకులా వణికిపోతుంది. అలాంటిది సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నెర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ... ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి. ప్రధానంగా ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆర్థిక నగరానికి ఆదాయం ఉన్నా దానిని బాగు చేసే ఆలోచనలో పాలకులు లేరు. ఎవరు అధికారంలో ఉన్న ముంబై అతలాకుతలం కావాల్సిందే. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటి–కై–నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం.ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి. మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్లు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోన్రూ వర్షాలు ప్రభావం చూపాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మహారాష్ట్రకు రావాల్సి ఉండగా 24 గంటల్లోనే ఇక్కడ ప్రతాపం చూపాయి. సాధారణంగా ఏటా జూన్ 11న ముంబైలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వాతావరణ శాఖ మరింత అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా నష్టాల తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం అమలుకు అమెరికాలాంటి అగ్రరాజ్యాలు చేతులెత్తేయడం, పర్యావరణ పరిరక్షణకు చేసిన తీర్మానాల అమలుకు శ్రద్ధ చూపని ధనిక దేశాల తీరు ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను భారీగా పెంచేస్తున్నాయి. మూడో ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారిపోతున్నాయి.ఏటా అంతక్రితం ఏడాదితో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతూనే ఉన్నాయని కేంద ఎర్త్ సైన్స్ విభాగం ఐదేళ్ల క్రితమే అంచనా వేసింది. కుండపోత వర్షాలు కురిసినా చెరువులు, వాగులు, వంకలు లాంటి సహజ సిద్ధమైన ప్రవాహ మార్గం ద్వారా

---

## కలియుగంలో భగవన్నామస్మరణమే

## ( ఆధ్యాత్మిక చింతన)



**తిరుమల,మే28:**కలియుగంలో భక్తి పారాయణం అన్నది భగవంతుడి కృప పొందడానికి ఉన్న ఏకైక మార్గం. తపస్సులు ఆచరించి భగవంతుడిని సాధించడానికి ఈ కలికాలంలో అసాధ్యం. నామస్మరణ ద్వారా అనుభూతి కలుగుతుంది. అది అనుభవించిన వారికే దాని మాధుర్యం తెలుస్తుంది. భగవన్నామ స్మరణ ఒక్కటే వారికి మోక్షదాయకమని వేదపురాణాలు చెబుతున్నాయి. సప్త వ్యసన పరులైనా చనిపోయేముందు రామనామ జపం చేస్తారు. నారాయణుడి పేరును తలుస్తారు. నారాయణ నామం పదేపదే ఉచ్ఛరించడం వల్ల నేరుగా వైకుంఠానికి చేరుకుంటామన్న భావన కారణంగా ఇలా చేస్తారు.అందుకే భగవంతుడు స్మరణతోనే సాక్షాత్కరించే యుగం ఇది. కలియుగంలో కేవలం మనస్సును లగ్నం చేసి స్మరించాలి. భగవంతుణ్ని చేరడానికి నామస్మరణే సులభమైన భక్తి మార్గమని మన పూర్వీకులు, మునులు సూచించారు. శ్వాస, ధ్యాసలను ఆ పరమాత్ముని నామ జపం మీదే ఉంచి ఆయన్ని చేరడానికి ప్రయత్నించాలి. భజనలు, పారాయణాలు, పూజలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. ప్రముఖ వాగ్గేయకారులంతా భగవంతుడి నామస్మరణలో తమదైన స్తోత్రాలు చేశారు. అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు లాంటి వారంతా భగవంతుడిని ప్రేమతో ఆరాధించారు. నామస్మరణలు, భజనలు, ఆరాధనలు కేవలం భక్తిని మాత్రమే కాకుండా మనిషిలో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం కలిగిస్తాయి. అనిర్వచనీయమైనా ఆత్మానందాన్ని ఇస్తాయి. మానసిక ఉల్లాసానికి కారణమవుతాయి. ఆశావహదృక్పథం, ప్రేమతత్వం పెరుగుతుంది. ఈ జీవితంలో భగవన్నామ స్మరణ ఒక్కటే ముక్తికి దగ్గరి దారి అని మహర్షులెందరో చాటి

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# విశాఖ జిల్లాలో జర్నలిస్టులకు నాలుగు సెంట్లు భూమి కేటాయించాలి

**విశాఖపట్నం :**
విశాఖ జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్నీ కోరిన ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ విశాఖ జిల్లాలో జర్నలిస్టులకు నాలుగు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ను జర్నలిస్టులు కలిశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారనీ ఆ మేరకు విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో ఆనందపురం సబ్బవరం పెందుర్తి మండలాల్లో ఇప్పటికే పేదల ఇళ్ల స్థలాల కోసం భూసేకరణ



జరిగిందనీ కొంతమంది లబ్ధిదారులకు కేటాయించగా మిగిలిన స్థలాన్ని జర్నలిస్టులకు కేటాయించాలని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు కోరారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు నాలుగు సెంట్లు భూమిని కేటాయించాలని దీనికిఅవసరమైన ప్రక్రియ పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కే రాము ప్రధాన కార్యదర్శి రామ్ మచంద్రరావు కోరారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో కె రాముఏపీయూ డబ్ల్యూజే సీనియర్ నాయకులు బి. నారాయణరావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి హరినాథ్. ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా ప్రతినిధు లు రవి తదితరులు ఉన్నారు ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపిన చర్యలు చేపడతానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# కృష్ణ గార్డెన్‌లో ప్రజల సమస్యలపై స్పందన: జనసేన నాయకుడు డాక్టర్. కందుల నాగరాజు చొరవకు ప్రజల నుండి ప్రశంసల వెల్లువ



**విశాఖపట్నం :**విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని 32వ వార్డు పరిధిలో ఉన్న కృష్ణగార్డెన్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్య లపై జనసేన పార్టీ నాయకుడు,కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు నేడు ప్రత్యక్షంగా పర్యటించారు. ఆయనతో పాటు జీవీఎంసీ జోనల్ కమిషనర్ శ్రీ మల్లయ్య నాయుడు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.పర్యటన సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, వర్షపు నీటి నిల్వ, మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలను స్థానికులతో చర్చించి, సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే మాట్లాడి పరిష్కార చర్యలు ప్రారంభించారు. ప్రజలతో మమేకమై, సమస్యలపై సమగ్ర అవగాహనతో స్పందించిన డాక్టర్. కందుల నాగరాజు చర్యలకు ప్రజలు విశేషంగా స్పందించారు."మా సమస్యలు ఎక్కడికైనా వెళ్లకుండా, నేరుగా కార్పొరేటర్ దృష్టికి వెళ్లటం ఇదే మొదటి సారి. ఎప్పుడూ మా మధ్య ఉండే నాయకుడు ఆయన," అని ఒక మహిళానివాసితురాలు వ్యాఖ్యానించారు.ప్రజల అభిమానం, గతంలో ఆయన చేసిన అభివృద్ధి పనులు, ప్రజలతో నిలిచిన సంబంధం ఇవే డాక్టర్. కందుల నాగరాజుని స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించే ప్రధాన శక్తులు అని స్థానికులు స్పష్టంగా తెలిపారు. ప్రజల పక్షాన నిలిచే, సమస్యల పరిష్కారానికి కృషి చేసే నిజమైన మాస్ లీడర్ కందుల నాగరాజు , మరోసారి తన పని తీరుతో నమ్మకాన్ని కలిగించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు 32 వ వార్డు ఇంచార్జ్ కందుల బద్రీనాథ్ తదితరులు.

# అభాగ్యుల పాలిట ఆపద్బాంధవుడు "వాసుపల్లి"

**మెడికల్ ఖర్చులకు రూ. 5000, కుమార్తెకు ఉద్యోగం**
**కూటమి ప్రభుత్వంలో రోడ్డును పడుతున్న పేద బతుకులు**
**తక్షణమే సంక్షేమ పథకాలు అందజేయాలి**
**పేద కుటుంబానికి ఆసరా కల్పించిన దక్షిణ మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్**

**విశాఖపట్నం :**
కనీసం పోషణ ఖర్చులు కూడా లేని ఓ పేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తక్షణ సాయం కింద రూ. 5000 అందజేసి భరోసా కల్పించారు. 39 వ వార్డు అధ్యకుడి ముజీబ్ ఖాన్ సమక్షంలో ఆవార్డు కోట వీధి కి చెందిన కర్రి ఆదిలక్ష్మి, ఆమె కుమార్తె జాహ్నవి ఆశీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి ని కలిశారు. వాళ్ల ప్రస్తుత పరిస్థితి చూసి చలించిన వాసుపల్లి గణేష్ కుమార్ సూచనలు మేరకు వైజాగ్ పటం క్లబ్ ప్రెసిడెంట్, వైయస్సార్ టి యు సి అధ్యక్షుడు రాజుపాత్రుడు తో



ఆమె కుమార్తెకి ఉద్యోగం, 39 వ వార్డు ముజీబ్ ఖాన్ ఇంటికి నెల సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆదిలక్ష్మి మూడు సంవత్సరాల నుంచి కనీసం మందులు ఖర్చులు లేక ఇబ్బంది పడుతుందన్న విషయం తెలుసుకొని ఉచితంగా అవసరమైన మందులు అందిస్తామని చెప్పి వాసుపల్లి అండగా నిలిచారు ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇటువంటి నిరుపేదలు కూడా సంక్షేమ పథకాలు అందుకొని కుటుంబ పోషణ గడిపే వారన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో ఆసరా కూడా ఎన్నో పేద కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని వాసు పల్లి గణేష్ కుమార్ మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి కైనా పవన్ కళ్యాణ్ చంద్రబాబు తో పేదలకు మహిళలకు అందాల్సిన సంక్షేమ పథకాలు చేర వెయ్యాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ ను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు 42వ వార్డు అధ్యక్షుడు బి శెట్టి ప్రసాద్, ఆంజనేయస్వామి టెంపుల్ చైర్మన్ వడ్డాది దిలీప్, జిల్లా కార్యదర్శి గురజాపు రవి, సౌత్ సోషల్ మీడియా దేవర మహేష్, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షు డు అప్పారావు అంబటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహణకు ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల తెలుగు శక్తి హర్షం

**వైసిపి కోవర్ట్ అయితే ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వ పండుగ నిర్వహించాలని పోరాటం చేస్తానా?**
**ఎన్టీఆర్ కు తెలుగు శక్తి ఘన నివాళి**
**చంద్రబాబు ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలి**
**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆకాంక్ష**

**విశాఖపట్నం :**
తెలుగు శక్తి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 102వ జయంతి నిర్వహించారు. బుధవారం ఉదయం.. రామకృష్ణ బీచ్ లోని ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా రామ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జయంతిని ప్రతి ఏటా పండుగలా నిర్వహించడానికి రాష్ట్ర



ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ రోజున సంక్రాంతి, దసరా దీపావళి ఒకేసారి వచ్చినట్టుగా ఉందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల సంతోషానికి కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా నందమూరి తారకరామారావు జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించాలని తెలుగు శక్తి ఎంతో ప్రయత్నం చేసిందన్నారు. తనను కొంతమంది వైసిపి కోవర్టు అని ఆరోపించినప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ పట్ల తన నిబద్ధత ఏమిటో చాటుకుంటున్నానని తెలియజేస్తూ.. తన తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కార్డును మీడియా ముందు ప్రదర్శించారు. తను నిజంగా వైసిపి కోవర్ట్ అయితే అన్న నందమూరి తారకరామారావు జయంతిని ప్రభుత్వ పండుగ నిర్వహించాలని పోరాటం చేస్తానా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కోడే బాబురావు డాక్టర్ పెంటకోట త్రినాధ రావు, రావి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**బీచ్ రోడ్, కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమాల్లో నివాళు లర్పించిన జిల్లా కలెక్టర్**

**విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు బుధవారం జిల్లాలో అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో వేడుకలను జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్వహించింది. దీనిలో భాగంగా ఆర్కే బీచ్ లో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగస్వామ్యమై ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులు ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గీతాలాపన చేశారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు సేవలను కొనియాడారు. ఆయన అత్యంత క్రమశిక్షణ కలిగి జీవితంలో ఉత్తమ స్థానాలకు చేరుకున్నారని, రాష్ట్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, కళా, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి ఘన కీర్తిని సొంతం చేసుకున్నారన్నారు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో



పోషించి మెప్పించారని, రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారిహృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయారని పేర్కొన్నారు. 1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్య నిషేధం, వంటి హామీలు ఇవ్వటమే కాకుండా ఆచరణలో పెట్టి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు.ముప్పైమూడేళ్ళ తెరజీవితంలోను, పదమూడేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయులని, ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ఒక వ్యక్తి కాదు శక్తి మనందరికీ స్ఫూర్తి అని కలెక్టర్ అన్నారు. విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా బిరుదాంకితుడైన రామారావు, తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో 13 చారిత్రికాలు, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు చేసారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి 1968లో భారత ప్రభుత్వం పద్మశ్రీ, 1978లో ఆంధ్రా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు అందించిందని గుర్తు చేశారు. సినీ, రాజకీయ రంగాలలో చెరగని ముద్ర వేసిన నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా ఎన్.టి.ఆర్ 100 రూపాయల స్మారక నాణేన్ని 2023 ఆగస్టు 28న విడుదల చేసినట్లు వివరించారు. పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన అలాంటి వ్యక్తి అడుగు జాడల్లో మనమంతా నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమాల్లో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ప్రత్యేక ఉపకలెక్టర్లు మధుసూదన రావు, శేషశైలజ, సీఎంవో నరేష్ కుమార్, పలువురు జోనల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా రాజీవ్ నుపరామర్శించిన వాసుపల్లి

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మాజీ ఎమ్మెల్యే**
**రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పరామర్శించారు**



**విశాఖపట్నం**
భగవంతుడి కరుణ కటాక్షాలతో ప్రణాపాయం తప్పిందన్నారు. అరుణాచలం వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి తీవ్రమైన గాయాలు అయ్యాయనీ, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ సర్జరీ చేయాలని డాక్టర్లు సూచించా రనీ వాసుపల్లి కి కొండ రాజీవ్ తెలిపారు.ఒకటి లేదా రెండు రోజు ల్లో సర్జరీ జరిగే అవకాశం ఉందనీ వెల్లడించారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్సీపీలో మంచి వాక్చాతుర్యం కలిగిన కొండా రాజీవ్‌కి ఇలా జరగడం బాధాకరమ న్నారు.అదృష్టవశాత్తు పెను ప్రమాదం నుండి దేవుని ఆశీస్సులతో బయటపడగలిగారని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని వాసుపల్లి ఆకాంక్షించారు.

# నోటి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారా..? ఈ చిట్కాలను పాటించండి..!

నోరు, దంతాలు, చిగుళ్లను అందరూ ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఎల్లప్పుడూ శుభ్రతను పాటించాలి. లేదంటే నోరు దుర్వాసన వస్తుంది. నోటి దుర్వాసన అన్నది చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యనే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి.నోరు, దంతాలు, చిగుళ్లను అందరూ ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఎల్లప్పుడూ శుభ్రతను పాటించాలి. లేదంటే నోరు దుర్వాసన వస్తుంది. నోటి దుర్వాసన అన్నది చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యనే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. నోరు, దంతాలు, చిగుళ్లను సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం తోపాటు చిగుళ్ల ఇన్ఫెక్షన్ ఉండడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అలాగే నోరు తరచూ పొడిబారిపోవడం, వెల్లుల్లి, ఉల్లిపాయలు, పలు రకాల మసాలా దినుసులను అధికంగా తినడం, పొగాకును నమలడం లేదా పొగ తాగడం, చిగుళ్ల వ్యాధులు ఉండడం, సైనస్, టాన్సిల్స్, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం ఉండడం, డయాబెటిస్ లేదా కిడ్నీ వ్యాధులు, లివర్ సమస్యలు ఉండడం వంటి అనేక కారణాల వల్ల నోటి దుర్వాసన వస్తుంటుంది. అయితే కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.ఉప్పు, బేకింగ్ సోడా..ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో పావు టీస్పూన్ లేదా అర టీస్పూన్ ఉప్పును వేసి బాగా కలిపి ఆ నీళ్లతో నోటిని పుక్కిలించాలి. 30 సెకన్ల పాటు ఇలా చేయాలి. రోజులో కనీసం 3 నుంచి 4 సార్లు ఇలా చేస్తుంటే నోటి దుర్వాసన తగ్గుతుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. బేకింగ్ సోడా మిశ్రమం కూడా ఇందుకు అద్భుతంగానే పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ బేకింగ్ సోడాను వేసి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని మౌత్ వాష్ గా ఉపయోగించాలి. దీంతో సమస్య తగ్గుతుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను వేసి బాగా కలిపి ఈ మిశ్రమంతోనూ నోటిని 30 సెకన్ల పాటు పుక్కిలించాలి. ఇలా చేస్తున్నా కూడా నోటి దుర్వాసన నుంచి బయట పడవచ్చు.దాల్చిన చెక్క.. దాల్చిన చెక్క ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలిస్తున్నా కూడా సమస్య తగ్గిపోతుంది. లవంగాలను కూడా ఇలాగే ఉపయోగించవచ్చు. లేదా నోట్లో ఒకటి రెండు లవంగాలను వేసుకుని బాగా నములుతూ చప్పరిస్తూ ఉండాలి. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. చిగుళ్ల ఇన్ఫెక్షన్ తగ్గుతుంది. పుదీనా ఆకులను నోట్లో వేసుకుని నమిలి మింగుతుండాలి. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లతో నోటిని శుభ్రం చేసుకోవాలి. కొత్తిమీర ఆకులు కూడా నోటి దుర్వాసనను తగ్గించేందుకు చక్కగా పనిచేస్తాయి. భోజనం చేసిన అనంతరం గుప్పెడు సోంపును నోట్లో వేసుకుని బాగా నమిలి తింటున్నా కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది.
నిమ్మజాతికి చెందిన పండ్లు..నోటి దుర్వాసన సమస్య ఉన్నవారు నిమ్మజాతికి చెందిన పండ్లను తింటుండాలి. నారింజ, నిమ్మపండ్లు, ద్రాక్ష వంటి పండ్లను తింటుంటే సమస్య తగ్గిపోతుంది. భోజనంలో పెరుగును చేర్చుకోవాలి. ఇది నోటి దుర్వాసనకు కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. దీంతో సమస్య తగ్గుతుంది. నోటి దుర్వాసన ఉన్నవారు రోజూ 2 సార్లు దంతాలను శుభ్రం చేయాలి. ప్రతి 3 నెలలకు ఒకసారి టూత్ బ్రష్‌ను మార్చాల్సి ఉంటుంది. దుర్వాసన వచ్చే ఆహారాలను తినడం మానేయాలి. వెల్లుల్లి, ఉల్లిపాయల వాడకాన్ని తగ్గించాలి. టీ, కాఫీ వంటి పానీయాలను తాగడం తగ్గించాలి. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చూసుకోవాలి. ఈ చిట్కాలను పాటిస్తుంటే నోటి దుర్వాసన పూర్తిగా తగ్గిపోతుంది.

# అశ్వగంధ.. ఓ అద్భుతమైన మూలిక.. ఇది అందించే ప్రయోజనాలు అమోఘం..

ఆయుర్వేదంలో అనేక రకాల మూలికలు ఉన్నాయి. అవి అనేక ఔషధ విలువలను కలిగి ఉంటాయి. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వాటిల్లో అశ్వగంధ కూడా ఒకటి. దీని పేరు మీరు వినే ఉంటారు.ఆయుర్వేదంలో అనేక రకాల మూలికలు ఉన్నాయి. అవి అనేక ఔషధ విలువలను కలిగి ఉంటాయి. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వాటిల్లో అశ్వగంధ కూడా ఒకటి. దీని పేరు మీరు వినే ఉంటారు. అశ్వగంధనే ఇండియన్ జిన్సెంగ్ అని, వింటర్ చెర్రీ అని కూడా పిలుస్తారు. ఇది మనకు మార్కెట్‌లో ఎక్కువగా పొడి రూపంలో లభిస్తుంది. అశ్వగంధకు చెందిన వేర్లను పొడిగా తయారు చేసి మనకు విక్రయిస్తారు. దీన్ని రాత్రి పూట పాలలో కలిపి తాగాల్సి ఉంటుంది. అశ్వగంధ చూర్ణాన్ని రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అనేక వ్యాధులను నయం చేసే శక్తి అశ్వగంధకు ఉందని వారు అంటున్నారు. అశ్వగంధ మనకు అనేక అద్భుతమైన లాభాలను అందిస్తుందని వారు చెబుతున్నారు.ఒత్తిడి, ఆందోళనకు..అశ్వగంధ ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నేటి తరుణంలో చాలా మంది నిత్యం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. అలాంటి వారు అశ్వగంధను వాడుతుంటే ప్రయోజనం ఉంటుంది. ఈ పొడిని తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. అశ్వగంధ పొడిని తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట దీన్ని తీసుకుంటే మరుసటి రోజు మొత్తం ఉత్సాహంగా ఉంటారు.శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు కండరాల నొప్పుల బారిన పడుతుంటారు. అలాంటి వారు అశ్వగంధ చూర్ణాన్ని పాలతో కలిపి తీసుకుంటే ఆయా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తిరిగి పనిచేసేందుకు కావల్సిన శక్తి శరీరానికి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. దేహం చక్కని ఆకృతిని పొందుతుంది. అశ్వగంధను తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా శోషించుకుంటాయి. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం సైతం పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.అశ్వగంధ పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచు తుంది.ఇది వారి జననావయవాలకు రక్త సరఫరా జరిగేలా చూస్తుంది.దీంతో శృంగారంపై ఆసక్తి పెరుగుతుంది. వీర్యం వృద్ధి చెందుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతా యి.మెదడు పనితీరుకు..అశ్వగంధను తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పొడిని తీసుకుంటే శరీరం లోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి కూడా అశ్వగంధ మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అశ్వగంధ పొడి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇలా మనకు అశ్వగంధ అనేక ప్రయోజ నాలను అందిస్తుంది. అయితే దీన్ని తీసుకునే ముందు డాక్టర్ సలహాను పాటించాలి. కొందరికి ఇది పడకపోవచ్చు.కనుక డాక్టర్ సలహా మేరకు దీన్ని వాడుకుంటే మంచి ఫలితాలను రాబట్టవచ్చు.



# ముంబయి జట్టులోకి బెయిర్ స్టో

025 ఐపీఎల్ ప్లేఆఫ్స్ మ్యాచ్?లపై క్లారిటీ వచ్చేసింది. క్వాలిఫయర్? 1లో పంజాబ్- ఆర్సీబీ, ఎలిమినేటర్? మ్యాచ్?లో గుజరాత్- ముంబయి తలపడనున్నాయి. నాలుగు జట్లు ఛాంపియన్?గా నిలవడమే లక్ష్యంగా ప్లేఆఫ్స్? బరిలో దిగనున్నాయి. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్?కు కాస్త ఊరటనిచ్చే వార్త.ప్లేఆఫ్స్ పోరు?లో ముంబయి జట్టులో టీ20 స్టార్ ప్లేయర్ బరిలో దిగనున్నాడు. ఆల్?రౌండర్? విల్ జాక్స్? స్థానాన్ని ఇంగ్లాండ్ ప్లేయర్ బెయిర్ స్టో భర్తీ చేయనున్నాడు. ఇప్పటికే ముంబయి క్యాంప్?లో చేరిన బెయిర్ స్టో, నెట్స్?లో తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ముంబయి తమ సోషల్ మీడియా అకౌంట్?లో పోస్ట్ చేసింది. మే 30న గుజరాత్?తో జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్?లో బెయిర్ స్టో బరిలో దిగడం పక్కా! ఇది ముంబయికి కలిసొచ్చే అంశం. దీంతో ముంబయి ఫ్యాన్స్? ఫుల్ ఖుషి అవుతున్నారు.సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మతో కలిసి బెయిర్ స్టో ఓపెనింగ్ చేసే ఛాన్స్ ఉంది. తొలి బంతి నుంచే హిట్టింగ్ ప్రారంభించే రోహిత్?తో బెయిర్ స్టో జతకట్టనుండడం అభిమానుల్లో అంచనాలు పెంచేస్తోంది. అటు రోహిత్- ఇటు బెయిర్ స్టో ధనాధన్ ఇన్నింగ్స్?తో జట్టుకు మంచి ఆరంభం ఇవ్వాలని ముంబయి ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, గతేడాది జరిగిన మెగా వేలంలో బెయిర్? స్టో అన్?సోల్డ్?గా మిగిలి పోయాడు. వేలంలో అతడిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. తాజాగా ఈ టోర్నీలో ఆడే ఛాన్స్ దక్కింది. విల్ జాక్స్?కు రిప్లేస్?మెంట్?గా ముంబయి బెయిర్ స్టోను తీసుకుంది. అతడు రూ. 5.25 కోట్లకు ముంబయి జట్టుతో చేరాడు.కాగా, ముల్లాన్?పుర్ వేదికగా మే 30న గుజరాత్- ముంబయి మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన జట్టు క్వాలిఫయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన టీమ్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అవుతుంది.

# ఆర్సీబీ అభిమానుల్లో కొత్త ఆశలు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచి, క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. ఆర్సీబీ చరిత్రను పరిశీలిస్తే, ప్రతిసారి పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచిన సందర్భంలో ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆర్సీబీ అభిమానుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.ఆర్సీబీ ఐపీఎల్ చరిత్రలో మూడుసార్లు (2009, 2011, 2016) ఫైనల్‌కు చేరుకుంది. ఈ మూడు సందర్భాల్లోనూ లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచింది. ఆర్సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, డెక్కన్ ఛార్జర్స్ (అప్పటి హైదరాబాద్ ఫ్రాంచైజీ)తో ఫైనల్‌లో తలపడింది. 2011 సీజన్: ఆర్సీబీ లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచి, చెన్నై సూపర్ కింగ్స్ తో ఫైనల్‌లో ఆడింది. 2016 సీజన్: ఆర్సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఫైనల్‌లో పోటీపడింది.ఈ మూడు సందర్భాల్లోనూ ఆర్సీబీ టైటిల్ గెలవలేకపోయినా, ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి కూడా టాప్ 2లో నిలవడంతో, ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకుంటుందనే అంచనాలు బలంగా ఉన్నాయి.ఆర్సీబీ ఇప్పుడు పంజాబ్ కింగ్స్ తో క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆర్సీబీ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఒకవేళ ఓడినా, క్వాలిఫైయర్ 2లో ఎలిమినేటర్ విజేతతో మరో అవకాశం లభిస్తుంది. ఆర్సీబీ అభిమానులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ట్రోఫీ ఈసారి దక్కుతుందేమో చూడాలి.

# 58 మందిలో వైభవ్ సూర్యవంశీదే అగ్రస్థానం



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సంచలన ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరిచాడు. కేవలం 14 ఏళ్ల వయసులో గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో అతను చేసిన శతకం ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ముఖ్యంగా, తన శతకంలో అతను బౌండరీల ద్వారా సాధించిన పరుగుల శాతం ప్రపంచంలోనే అత్యధికంగా నిలిచి, 58 మంది సెంచరీ హీరోల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 101 పరుగులు (7 ఫోర్లు, 11 సిక్సర్లతో) సాధించి, ఆర్ఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 94 పరుగులు కేవలం బౌండరీల ద్వారానే రావడం విశేషం. అంటే, తన శతకంలో 93% పరుగులు బౌండరీల ద్వారానే సాధించాడు. ఇది ఐపీఎల్ చరిత్రలో ఏ బ్యాట్స్‌మెన్ సెంచరీలోనైనా బౌండరీల ద్వారా సాధించిన అత్యధిక పరుగుల శాతంగా మారింది.ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 58 మంది బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించారు. ఈ 58 మందిలో వైభవ్ సూర్యవంశీ తన శతకంలో అత్యధిక బౌండరీ పర్సంటేజీతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ రికార్డును సాధించడం ద్వారా అతను తన సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ రికార్డును బద్దలు కొట్టాడు.

# లక్నో చెత్త రికార్డు నమోదు

ఐపీఎల్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆర్సీబీ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 227 పరుగులు చేసినప్పటికీ రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో జట్టు ఈ దారుణమైన ఓటమిని చవిచూసింది. ఈ క్రమంలో లక్నో జట్టు బౌలింగ్ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం ఇదే తొలిసారి. అదే సమయంలో ఈ మ్యాచ్‌లో ఓటమి తర్వాత ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పేరు మీద చెత్త రికార్డు నమోదైంది.ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో రిషబ్ పంత్ 118 పరుగులతో అజేయంగా నిలిచాడు. అయినప్పటికీ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు ఈ భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయారు. ఆర్సీబీ 18.4 ఓవర్లలోనే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఆర్సీబీ క్వాలిఫయర్-1కి చేరుకుంది. అదే సమయంలో ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఆ మూడు సార్లు కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసిన తర్వాత కూడా ఓడిపోయిన మొదటి జట్టుగా లక్నో సూపర్ జెయింట్స్ నిలిచింది. ఈ సీజన్ లో ముందుగా మార్చి 24న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై లక్నో 209 పరుగులు చేసింది. కానీ లక్నో జట్టు ఆ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఢిల్లీ ఆ మ్యాచ్‌లో విజయం సాధించింది. దీని తర్వాత రెండోసారి లక్నో సూపర్ జెయింట్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై 205 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రిషబ్ పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండో సెంచరీని సాధించాడు. ఐపీఎల్‌లో ఈ అద్భుతమైన సెంచరీని రిషబ్ పంత్ ఏడేళ్ల తర్వాత చేశాడు.

# కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తా...

**● లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్**

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ ఈ సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేదు. తాజాగా బెంగళూరుతో మ్యాచ్‌లో సెంచరీ మినహా, పంత్? చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. భారీ అంచనాలతో దిగిన పంత్ 14 మ్యాచ్?ల్లో 24.45 సగటుతో కేవలం 269 పరుగులే చేసి, అభిమానులను తీవ్ర నిరాశ పర్చాడు. ఇక లఖ్‌నవూ మ్యాచ్‌లు ముగిశాయి. వచ్చే నెలలో టీమ్‌ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ నేపథ్యంలో రిషభ్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తానని అన్నాడు. కాస్త బ్రేక్ తీసుకొని, ఇంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్? కోసం మళ్లీ ప్రాక్టీస్ మొదలు పెడతానని చెప్పాడు. కాగా, ఈ సిరీస్?కు బీసీసీఐ ఇటీవల భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు శుభ్?మన్ గిల్ కెప్టెన్?, పంత్ వైస్ కెప్టెన్?గా ఎంపికయ్యాడు. ఈ సిరీస్ జూన్ 13 నుంచి ఆగస్టు 04 వరకు జరగనుంది.'ఐపీఎల్ టోర్నీ త్వరలోనే ముగుస్తుంది. ఆ తర్వాత టీమ్‌ఇండియా, ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నేను కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించను. ఆ తర్వాత ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?కు ప్రిపేర్ అవుతాను. ప్రతి మ్యాచ్‌లోనూ బాగా ఆడాలనే అనుకుంటాను. కానీ, అన్నిసార్లు మనం అనుకున్నట్లు జరగదు. బెంగళూరుతో మ్యాచ్‌లో నాకు మంచి ప్రారంభం దక్కింది. దీన్ని భారీ ఇన్నింగ్స్?గా మార్చాలి అనుకున్నా. నేను ఇప్పటికీ ఉత్తమ ప్లేయర్ల నుంచి నేర్చుకుంటూనే ఉంటున్నాను' అని పంత్ ఆర్సీబీ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు.ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న భారత జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్). రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్





# టికెట్ల కోసం హెచ్‌సీఏ సెక్రటరీ బెదిరింపులు

**● హెచ్ సీఏ వర్సెస్ సన్ రైజర్స్ వివాదం..**

**● అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తి**

సన్ రైజర్స్ హైదరాబాద్, హెచ్ సీఏ జట్ల మధ్య జరిగిన వివాదం మరో మలుపు తిరిగింది. ఈ వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విజిలెన్స్ విచారణలో విస్తుపోయే నిజాలు తెలిశాయి. హెచ్‌సీఏ అక్రమాలపై సంచలన విషయాలు బయటపడ్డాయని సమాచారం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని, ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ అదనపు టికెట్ల కేటాయింపు వ్యవహారంలో విచారణ జరిగిన విషయం తెలిసిందే. హెచ్‌సీఏ సెక్రటరీ జగన్మోహన్ రావు సన్ రైజర్స్ ఫ్రాంచైజీ పై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. నిజానికి ఇప్పటికే ప్రతి మ్యాచ్ కు సంబంధించి పది శాతం టికెట్లను ఎస్ఆర్‌హెచ్ ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు కావాలని యాజమాన్యంపై సెక్రటరీ ఒత్తిడి తెచ్చినట్లు ఎస్ఆర్‌హెచ్ ఆరోపించింది.. ఇక నిబంధనలకు మించి ఫ్రీగా 10 శాతం టికెట్లు అదనంగా ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ యజమాన్యం తేల్చి చెప్పగా, ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారని తెలుస్తోంది. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు ఇచ్చేందుకు ఒప్పుకుందని తెలుస్తోంది. తనకు వ్యక్తిగతంగా 10% టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఎస్ఆర్‌హెచ్ టికెట్లు ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఫ్రాంచైజీని సెక్రటరీ.. ఇబ్బందుల గురిచేశారు . లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు కూడా వేశారు. ఎస్ఆర్‌హెచ్‌ను హెచ్ సీఏ పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయింది. కాగా.. హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ ఆదేశించగా, తాజాగా విచారణ పూర్తయి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. పాసుల విషయంలో హెచ్ సీఏ ఇబ్బందులు పెడుతున్నట్లు ఫ్రాంచైజీ వర్గాలు ఆరోపణలు చేశాయి. ఇందుకు సంబంధించిన ఒక మెయిల్ కూడా బహిర్గతమైంది. అలాగే, పాసుల కోసం హెచ్?సీఏ తమను బెదిరింపులకు గురి చేసిందని %ూ=ు% యాజమాన్యం సంచలన ఆరోపించింది. పాసులు ఇవ్వకపోతే స్టేడియంలోని కొన్ని బాక్సులకు తాళాలు వేసి ఇబ్బందులు పెట్టారని పేర్కొంది..

# స్పిరిట్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం సరైనదేనా

### సందీప్ వంగా ఎందుకింతగా రియాక్ట్ అయ్యారు



అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ అనిపించుకున్న సందీప్ రెడ్డి వంగా అనూహ్యంగా వార్తల్లోకి వచ్చాడు. నిజానికి స్పిరిట్ సినిమా నుంచి దీపికా తప్పుకుందనే వార్త ముందు వెలుగులోకి వచ్చింది. దానికి దీపికా పెట్టిన కొన్ని కండిషన్స్ కారణమని కూడా అన్నారు. దీపికా పెట్టిన కండిషన్స్ నచ్చకపోవడంతో ఆమెను ప్రాజెక్టు నుంచి తప్పోమని కోరారని, దాంతో ఆమె వెళ్లిపోయిందని బయటకు తెలిసింది. అంతేకాదు, అనిమల్ సినిమాలో సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలో బోల్డ్ క్యారెక్టర్‌లో నటించిన తృప్తి డిమ్రీ స్పిరిట్‌లో హీరోయిన్ అంటూ సందీప్ రెడ్డి ప్రకటించాడు. అయితే అనూహ్యంగా ఈ వార్తలు వచ్చిన తర్వాత బాలీవుడ్‌లో స్పిరిట్ ఒక ఏ రేటెడ్ సినిమా అని, ఎక్కువగా బోల్డ్ సీన్స్, లిప్ లాక్‌లు ఉండడంతోనే దీపికా నటించలేనని బయటకు వచ్చిందని బాలీవుడ్ మీడియా పోర్టల్స్‌లో ప్రచారం మొదలైంది. దీంతో ఈ విషయం మీద ఫైర్ అవుతూ సందీప్ రెడ్డి ట్వీట్ చేశాడు. సినిమా కథ చెప్పి మిమ్మల్ని సినిమాలోకి ఆహ్వానించినప్పుడే ఒక సైన్ చేయని నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్‌లోకి మీరు అడుగుపెట్టినట్లే, కానీ మీరు ఒక యంగ్ యాక్టర్‌ని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఆ సినిమా కథ బయటికి చెప్తున్నారని తెలిసింది. అక్కడే మీ క్యారెక్టర్ ఏంటో బయటపడుతుంది. ఇంకా ఈ ఫేక్ ఫెమినిజం ముసుగుతో ఏం చేయాలనుకుంటున్నారు? సరే, ఈసారి కథ మొత్తం చెప్పండి, నాకు ఏమీ ఫరక్ పడదు అంటూ ఆయన రాసుకొచ్చాడు. అయితే నిజానికి దీపికా పడుకోనే గతంలో ఎప్పుడూ వివాదాల జోలికి వెళ్లలేదు. ఆమె పలువురు హీరోలతో డేటింగ్ చేస్తుందనే వార్తలు వచ్చినా సరే, వాటిని ఖండించలేదు సరికదా, తర్వాత ఒక స్టార్ హీరోని వివాహం చేసుకొని రిలేషన్‌లోకి అడుగు పెట్టింది. ఆమెను వెనకేసుకొస్తూ ఇప్పుడు బాలీవుడ్‌లో ఆర్టికల్స్ రావడంతో దాన్ని పిఆర్ స్టంట్ అంటూ సందీప్ రెడ్డి వంగాతో సహా చాలామంది అభివర్ణిస్తున్నారు. అయితే ఇక్కడ తప్పు ఎవరిది అనే ప్రస్తావన వస్తే, ఎవరిదీ అని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చిన వారు ఎవరూ సినిమా మీద ఇలాంటి విషపు ప్రచారాలు చేయించలేదు. తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి వంగా ఇమేజ్ మరికొంత డామేజ్ అయ్యే అవకాశం ఉంటుంది.

# తదుపరి సినిమాలపై మహేశ్ టీమ్ ఫోకస్




### ● పలువురు దర్శకులను లైన్‌లో పెట్టినట్లు టాక్

గుంటూరు కారం సినిమా తర్వాత మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఇప్పటికీ ఈ సినిమా టైటిల్ ఫిక్స్ చేయలేదు. ప్రస్తుతానికి పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సమ్మర్ బ్రేక్ ఇచ్చారు. ఎప్పటిలాగే మహేష్ బాబు వెకేషన్‌కి వెళ్లిపోయాడు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ షెడ్యూల్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తవుతుంది, సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే విషయం మీద ఎవరికీ క్లారిటీ-లేదు. అయినప్పటికీ ఈ సినిమా పూర్తయిన తర్వాత మహేష్ బాబు ఎవరితో సినిమా చేయాలనే విషయం మీద ఆయన టీం ప్లానింగ్ రెడీ చేస్తోంది. నిజానికి ఈ సినిమా పూర్తి అయిన వెంటనే ఆయన ముగ్గురు దర్శకులను లైన్‌లో పెట్టారు. ముందుగా సందీప్ రెడ్డి డైరెక్షన్‌లో ఒక సినిమా చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు- చెబుతున్నారు. ఒకవేళ అప్పటికే సందీప్ రెడ్డి సిద్ధంగా లేకపోతే, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సినిమా సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఎందుకంటే కల్కి సినిమా తర్వాత ఆ సినిమా బాగా నచ్చడంతో మహేష్ బాబు స్వయంగా ఆయనతో సినిమా చేయడానికి ఆసక్తి చూపాడు. వైజయంతి మూవీస్‌తో అనుబంధం కారణంగా నాగ్ అశ్విన్ కూడా మహేష్ తో సినిమా చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ఆ సమయానికి ఆయన కూడా అందుబాటులో లేకపోతే.. అప్పుడు బుచ్చిబాబు డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశం ఉంది. ప్రస్తుతానికి బుచ్చిబాబు రామ్ చరణ్ హీరోగా 'పెద్ది' అనే సినిమా చేస్తున్నాడు. అయితే మహేష్ కోసం తాను ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటు-న్నానని గతంలో కూడా ఆయన వెల్లడించారు. కాబట్టి రాజమౌళి సినిమా తర్వాత వెంటనే ఈ ముగ్గురిలో ఎవరో ఒకరితో ఒక సినిమా ప్లాన్ చేసే అవకాశం ఉంది.

# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ



గుంటూరు కారం' సినిమా తర్వాత త్రివిక్రమ్ ఎవరితో సినిమా చేస్తాడు అనే విషయం మీద చాలా చర్చలు జరిగాయి. మొదట ఈ మాటల మాంత్రికుడు అల్లు అర్జున్‌కి కథ చెప్పాడు, దాదాపుగా అది ఫిక్స్ అయిపోయింది అనుకున్న తరుణంలో, అల్లు అర్జున్‌కి, కథ నచ్చకపోవడంతో ఆయన అట్లీతో సినిమా చేసేందుకు వెళ్లారు. ఇప్పుడు త్రివిక్రమ్ ఇతర హీరోలతో సినిమాలు చేసేందుకు ప్లానింగ్ చేసి, చివరికి వెంకటేష్ హీరోగా ఒక సినిమా ఫైనల్ చేశారు. ఇందులో హీరోయిన్‌గా రుక్మిని వసంత్ ని కూడా ఫిక్స్ చేశాడు. అయితే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించిన మరో షాకింగ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం రామ్ చరణ్‌ను సంప్రదించగా, ఆ పాత్రలో నటించేందుకు చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇక త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కనున్నది. ఇక ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని ప్రకారం రామ్ చరణ్ తర్వాత సినిమా కూడా త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోనే ఉండబోతోంది. ప్రస్తుతానికి రామ్ చరణ్ 16వ సినిమాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ సినిమా పూర్తియిన వెంటనే ఆయన వెంకటేష్ సినిమాలో నటించబోతున్నాడు. ఆ సినిమా పూర్తి అయిన వెంటనే త్రివిక్రమ్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో ఒక మంచి పాన్ ఇండియా సబ్జెక్ట్ రూపొందిస్తున్నారని తెలుస్తోంది. ఆ రకంగా రామ్ చరణ్ బ్యాక్ టు- బ్యాక్ ప్రాజెక్ట్స్ గురూజీ తోనే చేయబోతున్నాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇప్పటివరకు త్రివిక్రమ్ ఏ సినిమా చేసినా సితార ఎంటర్-టైన్‌మెంట్స్ లేదా హారిక హాసినితోనే చేసేవాడు. కానీ ఇప్పుడు రామ్ చరణ్‌తో చేయబోయే సినిమాకి కొత్త బ్యానర్ ఒకటి రంగంలోకి దిగబోతున్నట్లుగా తెలుస్తోంది.




# కమల్‌తో అనుబంధం మరువలేనిది

### - థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో శివరాజ్ కుమార్

తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్ కు ఎలాంటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో మనకు తెలిసిందే హీరోల్లో సైతం ఆయనకు పిచ్చ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక ప్రజంట్ మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' మూవీ నటించాడు. త్రిష, శింబు వంటి స్టార్స్ అందరూ భాగం కాబోతున్న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల చెన్నైలో ఈ సినిమా ఆడియో ఈవెంట్‌లో ఎంతో అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివరాజ్ కుమార్, తన అభిమాన నటుడి గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఒకసారి కమల్ సర్ మా ఇంటికి వచ్చారు. నాన్నగారితో మాట్లాడుతుంటే నేను పక్కన నిలబడి ఆయన్నే చూస్తూ ఉన్నాను. అప్పుడు ఆయన నన్ను చూసి షేక్‌హ్యాండ్ ఇచ్చారు. ఆ తర్వాత నేను ఆయన్ని కౌగిలించుకోవచ్చా అని అడిగాను, ఆయన నవ్వుతూ సరే అన్నారు. ఆ తర్వాత నేను మూడు రోజుల వరకు స్నానం చేయలేదు. ఆయన వాసన నాపై అలాగే ఉండాలని. ఆయనంటే నాకు అంత అభిమానం.

# మిరాయ్ టీజర్ అదుర్స్





హనుమాన్' లాంటి భారీ హిట్ అందుకున్నా తేజ సజ్జ మళ్ళీ అదే తరహాలో 'మిరాయ్' వంటి భారీ పాన్ వరల్డ్ చిత్రంతో వస్తున్నాడు. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న ఈ షూటింగ్‌కి, కొంచెం ఎక్కువ సమయం తీసుకుంటున్నప్పటికీ ఆ మధ్య వచ్చిన గ్లింప్స్ అందరికీ షాకిచ్చింది. ఒక్కో పోస్టర్ మాత్రం మూవీ అంచనాలు బాగా పెంచేసింది. ఇక ఈ రోజె అవై-టె-డ్ టీ-జర్ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉంది. ఇండియన్ సినిమా దగ్గర ఎన్నో భారీ సినిమాలు వస్తున్నాయి కానీ కంటెంట్ ఉంటే దానికి తగ్గట్టుగా కావాల్సిన ప్రామిసింగ్ విజువల్స్ కూడా చాలా మెయిన్. ఇక 'మిరాయ్' దానికి అతీతంగా ఉందని చెప్పడంలో సందేహం లేదు. స్టన్నింగ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో ఒక హాలీవుడ్ సినిమా చూస్తున్న ఫీల్ వచ్చింది. ముఖ్యంగా మంచు మనోజ్.. అదరకొట్టాడు. సాహస సన్నివేశాల్లో తేజ ఎక్కడా కూడా అసలు కాంప్రమైజ్ అయినట్టే కనిపించడం లేదు. అలాగే ఇండియన్ సినిమాకు ఒక సరికొత్త అవుట్ ఆఫ్ ది బాక్స్ సినిమాగా ఇవ్వబోతున్నట్లు-తెలుస్తుంది. ఇక లాస్ట్ షాట్‌లో రాముని రాకపై చూపించిన విజువల్ వర్ణనాతీతం..

# హరిహర వీరమల్లులో అదిపోతున్న సాంగ్స్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, దర్శకులు క్రిష్ జాగర్లమూడి అలాగే జ్యోతి కృష్ణలు తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ఎప్పుడో రావాల్సింది.. కానీ ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని ఫైనల్‌గా ఈ జూన్ 12న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కాబోతుంది. ఇక విడుదల సమయం దగ్గర పడుతుండడంతో, ఒక్కో అప్‌డేట్ వదులుతున్నారు మూవీ మేకర్స్. కాగా ఇప్పటికే మూడు పాటలు రిలీజ్ కాగా, తాజాగా సినిమా నుంచి నాలుగో సాంగ్ కూడా విడుదలైంది. ఇక ఈ సాంగ్ లో నిధి లుక్ అదిరిపోయింది. లిరిక్స్ బ్యాగ్రౌండ్ స్మూత్‌గా కిక్కిచ్చేలా ఉందని చెప్పాలి. కీరవాణి మంచి ట్యూన్‌ని అందించగా శ్రీహర్ష ఈమని ఇచ్చిన సాహిత్యం కూడా బాగుంది.



# బాబోయ్ స్విమ్మింగ్ పూల్‌లో అనసూయ రచ్చ.. భర్తతో క్యూట్ రొమాన్స్

అందాల ముద్దుగుమ్మ అనసూయ నిత్యం వార్తలలో నిలుస్తుంటుంది. ఈ అమ్మడు ఏం చేసిన అది వార్తనే. ఈ మధ్య అనసూయ కొత్తింటి గృహప్రవేశం చేసింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన విలాసవంతమైన ఇంటిలో అడుగుపెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com